# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

02.12.2025


## ముఖ్యమంత్రి పర్యటన ఎలిప్యాడ్ సందర్శన

**దేవరకొండ నీలగిరి వార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 6న దేవరకొండ పర్యటన ఏర్పాట్లను నల్గొండ జిల్లా కలెక్టర్ ఎస్పీ, సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంకేఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఎలిఫ్యాడ్ లాండింగ్ కోసం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముదిగొండ రోడ్డు లోపల ఎమ్మెల్యే క్యాంపు ఆవరణలో బహిరంగ సభ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ సమీపాన శంకుస్థాపనలు చేయడానికి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నిర్వహణ బాధ్యతలను స్థానిక ఆర్డిఓ మున్సిపల్ కమిషనర్ దేవరకొండ సీఐ పర్యవేక్షించారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం

**నీలగిరి వార్త వైరా:**

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ ప్రమాణస్వీకారం సందర్భంగా, అనంతర ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం కృషి చేస్తానని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీని జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా నాయకులు బాలాజీ నాయక్, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ల్యాబ్ టెక్నీషియన్ దుర్గాప్రసాద్ కు జిల్లా అవార్డ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఉత్తమ సేవలకు గుర్తింపుగా కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ కు జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా వాజా దుర్గా ప్రసాద్ ఎంపికయ్యారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో టీబీ, లెప్పర్స్, ఎయిడ్స్ జిల్లా అధికారి వసుంధర ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసి దుర్గా ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. దుర్గా ప్రసాద్ 2012, 2013, 2023, 2025 ఏడాదిలో నాలుగు సార్లు జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా ఎంపికయ్యారు.




## ఘనంగా గీత జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో ఎబిఎన్ పిఆర్ ఆర్ కళాశాలలో సోమవారం ఘనంగా గీత జయంతి వేడుకలు జరిగాయి. కురుక్షేత్ర యుద్ధంలో నిస్సహాయ స్థితిలో ఉన్న అర్జునుడికి శ్రీకృష్ణుడు జీవిత తత్వశాస్త్రం, కర్మ, మోక్షం వంటి విషయాలను వివరించి, కర్తవ్య నిర్వహణకు మార్గనిర్దేశం చేసిన రోజు ఈ రోజు అని, ఈ పవిత్ర గ్రంథం అర్జునుడికే కాదు కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎదురయ్యే సమస్యలకి, సందిగ్ధతకు సమాధానంగా నేటి ఆధునిక యుగంలోనూ భగవద్గీత ప్రమాణంగా నిలుస్తోంది. ముఖ్యంగా భగవద్గీత సారాంశంలో నిష్కల్మషంగా మనం చేయవలసిన పని చేస్తూ ఫలితాన్ని ఆశించకుండా మన ప్రయత్నం చేయాలి అని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా రమేష్ అన్నారు. కళాశాలలో గీత జయంతి సందర్భముగా కళాశాల తెలుగు మరియు సంస్కృతం విభాగములు ఏర్పాటు చేసిన కార్యక్రమములో అయన అధ్యక్షత వహించారు, ఈ సందర్భముగా విద్యార్థిని విద్యార్థులు భగవద్గీత కు పూజ చేసి శ్లోకములను పఠించారు. భగవద్గీత యొక్క విశిష్టతను అధ్యాపకులు జయరామలక్ష్మి, నూకరత్నం తెలియచేసారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా భగవద్గీత శ్లోకములు పఠించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందచేశారు.




# మేడారం జాతర పనులపై సీఎం రేవంత్!

# వారికి సాలిడ్ వార్నింగ్!

**జాతర పనుల్లో తప్పులు చేయొద్దని అధికారులకు రేవంత్ వార్నింగ్! జాతర పనులపై అధికారులకుకీలక ఆదేశాలు ఇచ్చిన సీఎం**

**గద్దెల వద్ద పచ్చదనంపై రేవంత్ ప్రత్యేక సూచనఅన్ని శాఖలవాళ్ళు సమన్వయంతో పని చెయ్యాలి రేవంత్ రెడ్డి ఆదేశం**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర, విగ్రహాలు లేని విశిష్టమైన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయి. నేడు మేడారం అభివృద్ధి పనుల పైన సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆయన అన్నారు. గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు.

**జాతర పనుల్లో తప్పులు చేయొద్దని రేవంత్ రెడ్డి సాలిడ్ వార్నింగ్**

మేడారం జాతరకు సమయం దగ్గర పడుతున్న క్రమంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. పనులు వేగంగా చేసినా శాశ్వత ప్రాతిపదికన చెయ్యాలని ఆయన ఆదేశించారు మేడారం జాతర పనులలో ఎటువంటి తప్పులు చేయొద్దని, తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో మత పరమైన ఆచారాలు, సంప్రదాయాలను ఖచ్చితంగా పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

**జాతర పనులపై అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చిన సీఎం**

మేడారం జాతర పనులకు సంబంధిత శాఖల ఇంజనీర్లు సహా అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో సందర్శించి, పనులను నేరుగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మేడారం జాతరకు రోడ్డు నెట్వర్క్ అభివృద్ధి, రాతి స్తంభాల ఏర్పాటు, పవిత్ర వేదికల వద్ద భక్తుల రాకపోకలకు మార్గాలు, భక్తుల కోసం వేచి ఉండే ప్రదేశాల పైన సీఎం రేవంత్ రెడ్డి నిర్దిష్ట సూచనలు చేశారు.



**గద్దెల వద్ద పచ్చదనంపై రేవంత్ ప్రత్యేక సూచన**

పనుల పురోగతిపైన అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మేడారం జాతరకు సంబంధించి చేసే పనులలో అనేక ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను ముఖ్యమంత్రి ఈ క్రమంలో వారికి సూచించారు. గద్దెల చుట్టూ వరదనీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుడి చుట్టూ నాలుగువైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. గుడి చుట్టూ పచ్చదనం కనిపించేలా అభివృద్ధి చేయాలని సూచించారు. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దన్నారు.

**అన్ని శాఖలవాళ్ళు సమన్వయంతో పని చెయ్యాలి రేవంత్ రెడ్డి ఆదేశం**

మేడారం పనులు త్వరగా పూర్తి కావడానికి ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, ఎండోమెంట్, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్‌లోని ఆ రోడ్ల విస్తరణకు గ్రీన్‌సిగ్నల్! హామ్ పద్ధతిలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం.శివారు ప్రాంతాలకు పెరుగుతున్న కనెక్టివిటీ!**

**చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల మౌలిక సదుపాయాలను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రూ.390 కోట్ల భారీ ప్రాజెక్టును ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా శివారు ప్రాంతాల్లోని మొత్తం 148.85 కిలోమీటర్ల పొడవైన రోడ్లను అద్భుతంగా విస్తరించి మెరుగుపరచనున్నారు. ముఖ్యంగా నగరానికి అనుసంధానం గా ఉన్న రోడ్ల నాణ్యతను పెంచడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు శివారు ప్రాంతాల వేగవంతమైన అభివృద్ధికి ఈప్రాజెక్ట్ దోహదపడనుంది.

**హామ్ పద్ధతిలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం.**

ఈ రోడ్ల విస్తరణ ప్రాజెక్టును అమలు చేయడానికి అధికారులు ఇప్పటికే టెండర్లను ఆహ్వానించారు. ప్రాజెక్ట్ ను చేపట్టడానికి ప్రభుత్వం హామ్ పద్ధతిని ఎంచుకుంది. ఈ విధానం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టబడుతుంది. దీని ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంలో కొంత భాగాన్ని ప్రభుత్వం నేరుగా భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని ప్రైవేట్ సంస్థ పెట్టుబడి పెట్టి నిర్మాణం పూర్తయిన తర్వాత నిర్ణీత కాలంలో ప్రభుత్వం నుంచి వాయిదాల రూపంలో తిరిగి పొందుతుంది. ఇది నిర్మాణ సంస్థలకు ఆర్థిక భద్రతను ఇవ్వనుంది. ఈ తరహా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు కూడా మెరుగ్గా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.




**శివారు ప్రాంతాలకు పెరుగుతున్న కనెక్టివిటీ!**

హైదరాబాద్ నగరం నలువైపులా విస్తరిస్తున్న నేపథ్యంలో.. శివారు రోడ్ల విస్తరణ అత్యంత కీలకం. గతంలో.. ఈ రోడ్ల నాణ్యత సరిగా లేకపోవడం వల్ల ప్రయాణ సమయం పెరగడం ప్రమాదాలు సంభవించడం వంటి సమస్యలు ఎదురయ్యేవి. ఈ 148.85 కి.మీ రోడ్లు నగరంలోని వివిధ శివారు ప్రాంతాలను ఔటర్ రింగ్ రోడ్ తోనూ కోర్ అర్బన్ రీజియన్ తోనూ అనుసంధానం చేయడానికి ఉపయోగపడతాయి. ఓఈ ప్రాజెక్టు పూర్తయితే శివారు ప్రాంతాల నుంచి నగరంలోకి సులువుగా, వేగంగా ప్రయాణించవచ్చు. ఇది స్థానిక రియల్ ఎస్టేట్ రంగానికి, వాణిజ్య కార్యకలాపాలకు కొత్త ఊపందుకునేలా చేస్తుంది. ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుంచి పనిచేయడానికి నగరంలోకి వచ్చే ఉద్యోగులకు, వ్యాపారులకు ఇది ఉపశమనం కల్పిస్తుంది. ప్రభుత్వం చేపట్టిన ఈ మల్టీ లెవల్ ప్రాజెక్టు హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు వేసిన మరో ముందడుగుగా పరిగణించవచ్చు.

# నల్లగొండలోమారుమ్రోగినడాక్టర్ కిషన్ రావుపేరు

## పటాన్ చెరువు పెద్దదవాఖాన కు పెద్దాయనపేరుపెట్టాలి

**జిల్లాల బ్రాహ్మణసంఘసమావేశంలో కిషన్ రావు పేరుపై ఏకగ్రీవతీర్మానం**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

పటాన్ చెరువు 300 కోట్ల నూతన సీఎస్ఆర్ నిధుల పెద్ద దవాఖాన కు పెద్దాయన డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు జిల్లాల బ్రాహ్మణ సమావేశంలో డాక్టర్ కిషన్ రావు సేవలను కొనియాడిన యమునాపాఠక్, దేవిశ్రీ ప్రసాద్,కస్బా శంకరరావులుపటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య కారక రసాయన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యానికి వ్యతిరేకంగా కాలుష్య వ్యతిరేక పోరాట సమితిని ఏర్పాటు చేసి, బాధిత గ్రామాల రైతు కుటుంబాలకు చెక్కులు ఇప్పించి, సుప్రీంకోర్టు ఆదేశాలతో పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఇప్పటికీ ఉచిత మంచి నీరు త్రాగుతున్నారు అంటే కారణం డాక్టర్ కిషన్ రావు అని అంటూ, గొప్ప పర్యావరణవేత్త అని వక్తలు అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో బ్రాహ్మణ అసోసియేషన్స్ అండ్ ప్రొఫెషనల్స్ జిల్లాల సమావేశానికి హాజరైన రాష్ట్ర పొలిటికల్ ఎనాలసిస్ట్ కన్వీనర్ యమునా పాఠక్,బీఆర్ఎస్ నాయకులు మాజీ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిశ్రీ ప్రసాద్, మేధావుల ఫోరం కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ కస్బా శంకరరావు లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పొలిటికల్ ఎనాల్సిస్ట్ కన్వీనర్ యమునాపాఠక్ మాట్లాడుతూ డాక్టర్ కిషన్ రావు గారి గురించి చాలా విషయాలు తెలుసుకున్నానని అన్నారు.పటాన్ చెరువు ప్రాంతంలో కాలుష్య రసా యన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యానికి వ్యతిరేకంగా ఉత్తర భారత సామాజికవేత్త మేధా పాట్కర్, పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కే పురుషోత్తం రెడ్డి, ప్రాంత బాధితుల రైతు కుటుంబాలతో, ఇతర మేధావులతో కలిసి కాలుష్యానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశాడని అన్నారు. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అందరి జననాయకుడని మీనా పాఠక్ అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ దివంగత డాక్టర్ కిషన్ రావు జనం మనిషి అన్నారు. పర్యావరణ ప్రేమికుడు, కాలుష్య వ్యతిరేక పోరాట యోధుడు లేకపోవడం పర్యావరణ ప్రేమికులకు తీరని నష్టమని అన్నారు. పటాన్ చెరువు, జిన్నారం, కాజుపల్లి, బొల్లారం, పాశమైలారం పారిశ్రామిక ప్రాంతాలలో వ్యర్థ రసాయన పదార్థాలు వెదజల్లే రసాయన పరిశ్రమల యజమానులకు బాకు లాగా తయారై ఎన్నో పోరాటాలు చేసి, అరెస్టుల, జైలు జీవితం గడిపిన పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ కిషన్ రావని అన్నారు. కాలుష్య నీటిని తాగి భయంకర రోగాల బారిన పడిన ప్రాంత ప్రజలకు ప్రభుత్వపరంగా హెల్త్ క్యాంపులను పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడిన మేధావి డాక్టర్ కిషన్ రావు అన్నారు. ఇప్పటికీ పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాల ప్రజలు ఉచిత మంచినీరు త్రాగుతున్నారు అంటే దానికి కారణం డాక్టర్ కిషన్ రావు చేసిన సేవలు అని అన్నారు, అప్పట్లో పారిశ్రామిక ప్రాంతాలలో పిల్లలకు పెళ్లి సంబంధాలు కూడా కుదుర్చుకునేవారు కారని అన్నారు.



సీఎస్ఆర్ నిధుల పెద్ద దవఖానకు డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టడమే సరియైన న్యాయమని అన్నారు. ఇదే విషయమై మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తోను మాజీ మంత్రి హరీష్ రావులతోనూ మాట్లాడి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి కిషన్ రావు పేరు పెట్టడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు సీనియర్ జర్నలిస్టుమేధావుల ఫోరం కన్వీనర్ కస్బాశంకరరావు మట్లాడుతూ డాక్టర్ కిషన్ రావు చేసిన కాలుష్య వ్యతిరేక పోరాటంలో తానూ భాగస్వాముడనని అన్నారు. కాలుష్యానికి వ్యతిరేకంగా జర్నలిస్టు గా ఎన్నో వ్యాసాలు రాసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చానని అన్నారు. ప్రభుత్వాలు భయంకర రసాయన పరిశ్రమల యజమానులకు తొత్తులు గా మారి బాధిత కుటుంబాలకు న్యాయం చేయకపోవడంతో, దివంగత డాక్టర్ కిషన్ రావు సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ఆశ్రయించి బాధిత కుటుంబాల తరపున కేసు వేసి 567 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల్ని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో రసాయన పారిశ్రామిక ప్రాంత పరిశ్రమల యజమానులతో (సీఎస్ఆర్ ఫండ్స్) తెప్పించి, మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో డిపాజిట్ చేయించి, బాధితుల రైతుల కుటుంబాలకు చెక్కులు ఇప్పించిన తాత్వికుడు డాక్టర్ కిషన్ రావు అన్నారు. పటాన్ చెరువులో 300 కోట్ల సీఎస్ఆర్ ఫండ్స్ తో నిర్మిస్తున్న నూతన దవాఖానకు డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టినట్టయితే ఆయనకు ఘనంగా పారిశ్రామిక ప్రాంత ప్రజలు నివాళులు అర్పించినవారవుతారని అన్నారు. అతి తొందరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన దవాఖానాను ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రారంభం చేయనున్న సందర్బంలో సహచర మంత్రులు డాక్టర్ కిషన్ రావు పేరు నూతన దవాఖానకు పెట్టడం వల్ల పారిశ్రామిక ప్రాంతంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో మంచి పేరు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వస్తదని, అందువల్ల పెద్ద దబాఖానాకు పెద్ద ఆయన డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టడమే న్యాయమని మేధావుల ఫోరం కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ కస్బా శంకర్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవాసమాఖ్య అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, రవీందర్ రావు, సుధాకర్ రావు, తదితర బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమీ ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు. వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమీగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమీని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర కూటమి నాయకులతో కలిసి తాళ్లపూడి మండలం పలు గ్రామంలో సోమవారం అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు . తాళ్ళపూడి మండలం మలకపల్లి గ్రామంలో పింఛన్లు అందజేశారు, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ నుండి పీఎంఏజీ వై నిధులు ద్వారా రూ. 20 లక్షల నిధులతో మంజూరు కాబడిన సీసీ డ్రైన్ కు శంకుస్థాపన అనంతరం మలకపల్లి గ్రామానికి చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన రూ. 2,43,300/- విలువగల చెక్కులను అందజేశారు. తాళ్ళపూడి మండలం పెద్దేవం గ్రామంలో పింఛన్లను అందజేశారు, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ నుండి పీఎంఏ జీ వై నిధులు ద్వారా రూ. 20 లక్షలు మరియు మండల పరిషత్ నుండి రూ. 16.25 లక్షలు కలిపి రూ. 36.25 లక్షల నిధులతో మంజూరు కాబడిన సిసి డ్రైన్ కు శంకుస్థాపన చేశారు అనంతరం ఇదే గ్రామానికి చెందిన లబ్దిదారునికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరు కాబడిన రూ. 23,400/- ల విలువగల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమాల్లోదిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ ఏఎంసీ వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి సర్పంచ్ రాపాక రాజేశ్వరి ఉపసర్పంచ్ మద్దిపట్ల రామారావు తిరుగుపల్లి గోపి శంకరం తాళ్లపూడి మండల టిడిపి అధ్యక్షులు సిద్ద దుర్గాప్రసాద్ జనసేన నాయకులు ఎంపీటీసీ వీర



హరిబాబు నామా చిన్న బూరయ్య కూచిపూడి గణపతి కొప్పాకు జవహర్ ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఆర్.ఐ సాహిత్య, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఈ సూర్జ హేన్, వెలుగు ఏ.పి.ఎం మంగా యమ్మ, ఎన్.ఆర్.జి.ఎస్ ఏ.పి.ఓ రమా దేవి, కార్యదర్శులు కామేశ్వరి కూటమి నాయకులు పాల్గొన్నారు

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు, శ్రీమత్ భగవద్గీత పారాయణములు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానూజ చిన జీయర్ స్వామి వారి మంగళ షాషనాలతో సోమవారం ద్వారక శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంటలకు గీతా జయంతి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ అష్టోత్తర విష్ణు సహస్రనామ పారాయణము అనంతరం భగవద్గీత పారాయణం దేవస్థానం ఆలయ ధర్మకర్తలు గంధం. నారాయణ గుప్త, కార్యదర్శి బూరుగు. సాంబయ్య, కార్యవర్గ సభ్యులు వారి సమక్షంలో సామూహికంగా నిర్వహించడం జరిగినది, తోలుత ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీధరాచార్య శ్రీ విశ్వక్షేణ పూజ, ఉత్సవ మూర్థులకు పూజాధికాలు జగదాచార్య ఛిన్న జీయర్ స్వామి చిత్ర పటానికి పూలమాలతో ప్రారంభం ఐనది, తదనంతరం వికాస తరంగిణి యువ వికాస్ సంస్కార, ప్రజ్ఞ నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత పై సంక్షిప్త వివరణ వ్యక్తిత్వ వికాసముపై ఇత్యాధి విషయాలు విద్యార్థులనుద్దేశించి గీతా జయతి ఉత్సవము విశిష్టత వివరించారు, అధ్యక్షులు కృష్ణ రావు మాట్లాడుతూ భగవద్గీత 700 శ్లోకాలు వాటి లో ముఖ్యమైన ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలని, కంటస్త చేస్తే అదే వస్తుందని చెప్పారు, కార్యదర్శి రంగనాథ్ మాట్లాడుతూ మానవ.మానవ మనుగడకు భగవద్గీత అవసరమని, సాధారణ పనులే కాకా అసాధారణ పనులు చేయడమే దాన్నే కర్తవ్య బాధ్యతలు అంటారు అలా మనో ధైర్యం ఇచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి ధర్మ యుద్ధం చెయ్యాలని గీతోపదేశం చేసిన ఈ రోజే గీతా జయంతి భగవద్గీత పుట్టిన రోజు అని చెప్పారు, కోశాధికారి




రేణుక మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భక్తి భావం ఉండాలని, చదువుతో పాటు క్రమ శిక్షణ ఉండాలని చెప్పారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొన్నారు, ఇట్టి ఆధ్యాత్మిక వేడుకల్లో పాఠశాల యజమాన్య%శీ% బృందం, వికాస తరంగిణి బాధ్యులు, కన్వీనర్స్ సమన్వయ కర్తలు మహిళలు పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు ఐనారు, చివరగా దేవస్థానం ఆర్చక బృందంచే విద్యార్థులకు, పాల్గొన్న వారికి మంగళషాషనాలు చేశారు, తీర్ధ ప్రసాద వితరణతో కార్యక్రమం ముగించారు.

# ఎయిడ్స్ నివారణ పై అవగాహన ర్యాలీ

**కొవ్వూరు :**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం కొవ్వూరు పట్టణ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్స్ హెల్త్ ఆశ సిబ్బంది ఏఎన్ఎంలు పట్టణ ప్రజలు ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ముందుగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టి అనంతరంప్రభుత్వ ఆసుపత్రి నుండి స్థానిక విజయ విహరి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ సంక్రమ మార్గాలు నివారణ చర్యలు ముందస్తు పరీక్షల ప్రాధాన్యం గురించి ప్రజలు అవగాన కలిగి ఉండాలన్నారు. ఈ ర్యాలీ లో కౌన్సిలర్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ వాజా దుర్గ ప్రసాద్, హెడ్ నర్స్ సిహెచ్ భాగ్యవతి, ఫార్మసిస్ట్ మృదుల వాణి, సిబ్బంది మరియు నర్సులు పాల్గొన్నారు




# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలోతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు సిద్ధ గాని రాంబాబు మారిశెట్టి సాయి కొనకళ్ల రాజేష్ ఆతుకూరి నాగేంద్ర ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను సోమవారం ఉదయం నుండి పంపిణీ చేశారు. ఐ పంగిడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న - వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపుమేరకు మాజీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ సోమవారం పెద్దేవం గ్రామంలో నాలుగో వార్డ్ లో జరిగింది కార్యక్రమం భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరిస్తూ నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు కి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అని తోట రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెగిరిపల్లి వెంకటరావు బూత్ కమిటీ కన్వీనర్ కోడి గంగారావు నల్లాకుల వేణు గోపాల్ కృష్ణ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు వీర వెంకట సత్యనారాయణ తోట సోమేశ్వరరావు రామాయణపు త్రిమూర్తులు వేము రామారావు బెజవాడ త్రిమూర్తులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇసుక రీచ్ లు తెరిచేదెప్పుడు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లో బోట్ మెన్ సొసైటీ లు నిర్వహించే ఇసుక రీచ్ లు మూత బడి ఇప్పటికి 5 నెలలుకు పైగా అయింది. గోధావరి నదికి ఫ్లడ్ వచ్చిన సమయం లో ఈ రీచ్లు మూత పడతాయి. గోధావరి వరద తగ్గింది, యధా స్థితి వచ్చి దాదాపుగా 3 నీళ్లు కావస్తోంది. అయినా తాళ్ళపూడి మండలం లో ఓపెన్ రీచ్ లు కానీ, బొటమేన్ సొసైటీల కానీ తెరుచు కోలేదు. ఇవాళ, రేపు తెరుస్తారు అని రీచ్ నిర్వాహకులు అనుకోవటం తప్ప ఎప్పుడు తెరుస్తారో వారు కూడా అయోమయం లో వున్నారు. ముఖ్యన్గా రీచ్ లపై నిర్వహకులతో పాటు, కూలీలు, లారీలు, ఇతర వాహనాలు ఆధార పడి ఉండగా, వినియోగదారులు కూడా దగ్గరగా ఉంటే రేటు తగ్గుద్ది అని ఆలోచన చేస్తున్నారు. కాగా కొవ్వూరు లో రీచ్లు నడుస్తుండగా, తాళ్లపూడి లో ఎందుకు ఓపెన్ కాలేదన్నది నిర్వహకులల్లోనే గందరగోళం గా ఉందంటున్నారు. ఈ నేపధ్యం లో కొంతమంది నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు, పర్మిషన్లు ఉన్నాయి కదా అని వెల్లడించారన్న సమాచారం నిర్వహకులకే ఆశ్చర్యాన్ని కాగా చేసిందని సమాచారం. ఇక ఇది రాజకీయ కోణం గానే రీచ్ లు ప్రారంభం కాలేదని ఆలోచన చేస్తున్న నిర్వాహకులు ఎన్డీయే కూటమి కి చెందిన వారే ఐనప్పటకి, తమలో ఉన్న వర్గ విభేదాలు కారణం అని ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఏది ఏమైనా నిర్వాహకుల విభేదాలు అందరి పై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యన్గా కూలి నాలి చేసుకునే వారికి పడవ కార్మికులకు ఇబ్బంది కలిగిస్తోందని రీచ్ లు ఓపెన్ చేయాలని తమ ఇబ్బందులు తప్పించాలని కోరుతున్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సుభాష్ నగర్ పైపు లైన్ రోడ్డులో నూతనంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దాదాపు 56 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈఈ వెంకట రమణ, ఏఈఈ శోభన్ జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మి గణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యరథి జూనియర్ కాలేజీలోఘనంగా గీతా జయంతి వేడుక

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కాలేజీలో విద్యార్థుల ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు కొన్ని సంస్కృత శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనలు మనిషి చేయవలసిన కార్యాలను స్పష్టంగా తెలియజేస్తాయని, కర్మను ఫలాపేక్ష లేకుండా నిర్వర్తించాలి అనే సారాంశాన్ని పలు శ్లోకాల ద్వారా గ్రహించినట్లు పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "భగవద్గీత మనిషి జీవన విధానాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత గ్రంథం. జీవితం ఎలా మెలగాలో దీనిలోని బోధనలు స్పష్టంగా తెలియజేస్తాయి" అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కే. రామకృష్ణ, జి. రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ బి బ్లాక్ సమస్యలపై ప్రజావాణిలో బి ఆర్ ఎస్ పార్టీ నేత అల్లావుద్దీన్ ఫిర్యాదు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

కొండాపూర్ 104 డివిజన్ ప్రేమనగర్ బీ బ్లాక్ ఏసుప్రభు మందిరం, మసీద్ నుండి వినాయకుడి గుడి రోడ్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పట్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అల్లావుద్దీన్ పటేల్ లిఖిత పూర్వక వినతి పత్రం ద్వారా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం, మూతలు లేని మ్యాన్హోల్ స్ట్రీట్ లైట్ల సమస్యల గురించి డి. జి. ఎం, జోనల్ కమిషనర్ కి పిర్యాదు ఇవ్వడం జరిగింది. ప్రేమనగర్ బి బ్లాక్ లో డ్రైనేజీ సమస్య ద్వారా విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి వృద్ధులు నడవడానికి చాలా ఇబ్బందిగా ఉందని దోమలు అధికంగా ఉండడం వలన ప్రజలు విష జ్వరాల పాలవుతున్నారని ఈ సమస్యపై వాటర్ వర్క్స్ అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు. రోడ్లపై లైట్లు వెలగట్లేదని కొన్ని పోల్స్ కి వీధిలైట్లే లేవని రోడ్లపై చెత్త చెదారం రాళ్లు, ఇసుక, రోడ్డుకు అడ్డంగా కార్లు బైకులు ఆటోలు పెడుతున్నారని ఆరోగ్య సమస్య వస్తే అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిహెచ్ఎంసి అధికారులు వాటర్ వర్క్ అధికారులు బస్తీ బాట కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెప్పబాలరాజ్ ముదిరాజ్, లక్ష్మణ్,సంతోష్,బాలచారి,మల్లేష్, నందుచారి,కృష్ణా సాగర్,హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.



# ఏడు సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన అద్భుత విజయం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

ఏబీవీపీ నేతృత్వంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు ) స్టూడెంట్స్ యూనియన్‌కు 28 నుండి 30 నవంబర్ వరకు 71వ ఏబీవీపీ జాతీయ మహాసభ, దేహరాదున్ లో ఘన సన్మానం జరిగింది. 7 సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన ఈ అద్భుత ఎన్నికల విజయాన్ని సభ చర్చించి, గొప్ప విజయం అని కొనియాడింది. స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సివా పాలేపు ఇతర యూనియన్ సభ్యులకు నిర్వహించిన ఈ సన్మానం ఏబీవీపీ - హెచ్ సి యు కార్యకర్తలందరికీ అపారమైన ఆనందాన్ని ఇచ్చింది. ఈ సన్మానం ఏబీవీపీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రఘురాజ్ కిషోర్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వీరేంద్ర సోలాంకి చేత నిర్వహించబడింది.



# గాజులరామారం చౌరస్తాలో పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి

**తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలి.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు సోమవారం గాజులరామారం చౌరస్తాలో స్థానిక ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ పూటకోక్కుల కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, కార్యదర్శి బక్కని .పాండురంగం, తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు దొంతులు రమేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ...తన చావుతోనైనా ప్రత్యేక తెలంగాణ రావాలని తన ప్రాణాలను, కుటుంబాన్ని లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా ఆనాడు తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగంలో ఉండి కూడా తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు వదిలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినా ఘనత పోలీస్ కిష్టయ్యది అన్నారు. ఇలాంటి త్యాగధనుల జీవి



తాలకు కీర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన (వర్ధంతి, జయంతి ) కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ఆశయాలను కూడా నెరవేర్చలాన్నారు. ఈ కార్యక్రమంలో , బండారి శ్రీధర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, కంచిగారి రాజు ముదిరాజ్, వెంకటస్వామి , సత్తయ్య ,గాజులరామారం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు జీతయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా శ్రీ విజయ దుర్గ అపోలో టైర్స్ షోరూం ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయ దుర్గ అపోలో టైర్స్ షోరూం ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుడు గణేష్ తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ షోరూమ్‌లో ద్విచక్ర వాహనాల నుండి కార్లు, లారీలు వంటి భారీ వాహనాల వరకు అన్ని రకాల అపోలో టైర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అపోలో టైర్లు నాణ్యతకు మరియు మన్నికకు మారుపేరని అన్నారు. ఈ షోరూమ్‌లో అత్యాధునిక 3డి వీల్ అలైన్‌మెంట్ మిషన్లను ఏర్పాటు చేశారు.అలాగే కంప్యూటరైజ్డ్ వీల్ బ్యాలెన్సింగ్ సదుపాయం కూడా ఇక్కడ ఉందన్నారు. నగర ప్రజలకు అంతర్జాతీయ స్థాయి టైర్ సేవలను అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యమని షోరూమ్ నిర్వాహకులు పేర్కొన్నారు.అనుభవజ్ఞులైన టెక్నీషియన్ల ద్వారా వాహనాలకు మెరుగైన సేవలు అందిస్తామని యజమాని గణేష్ తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా టైర్ల కొనుగోలుపై వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, షోరూమ్ సిబ్బంది, స్థానికులు, వాహనదారులు పాల్గొన్నారు.




# కేశ్య తండాలో అక్రమ ఓటర్లు ఆర్డీవోకు ఫిర్యాదు

**దేవరకొండ నీలగిరి వార్త**


కేస్య తండా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో అక్రమంగా చేర్చిన 66 ఓట్లను తొలగించాలని దేవరకొండ ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చిన గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్ సోమవారం వినతి పత్రం అందించారు.కేశ్య తండా గ్రామపంచాయతీ ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో నాంపల్లి మండలం రాజ్య తండ గ్రామపంచాయతీకి చెందిన 66 మంది ఓటర్లను అన్యాయంగా చేర్చిన విషయం వెలుగులోకి రావడంతో, స్థానికులలో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో సోమవారం నాడు గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్ గారు దేవరకొండ ఆర్.డి.ఓ గారిని, మల్లేపల్లి మండల రెవెన్యూ అధికారి రమణా రెడ్డి ని ప్రత్యక్షంగా కలుసుకుని, ఈ అక్రమ ఓట్లను వెంటనే తొలగించాలని అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా మోహన్ పవర్ మాట్లాడుతూ కేస్య తండా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో అక్రమంగా చేర్చిన 66 ఓట్లను తొలగించాలని గ్రామపంచాయతీ ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో నాంపల్లి మండలం రాజ్య తండ గ్రామపంచాయతీకి చెందిన 66 మంది ఓటర్లను అన్యాయంగా చేర్చిన విషయం వెలుగులోకి రావడంతో, స్థానికులలో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో సోమవారం నాడు గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్ దేవరకొండ ఆర్.డి.ఓని, మల్లేపల్లి మండల రెవెన్యూ అధికారి రమణా రెడ్డి ని ప్రత్యక్షంగా కలుసుకుని, ఈ అక్రమ ఓట్లను వెంటనే తొలగించాలని అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు.



# నిజమైన నాయకుడని అనిపించుకోవాలంటే ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకి గురించేయ్యొద్దు

**-డాక్టర్ దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి**

**నల్గొండ/ డిసెంబర్ 1 / నీలగిరి వార్త**




ఓటర్లను ప్రలోభాలతో మోసం చేసి రాజకీయంగా ఎదగాలని అనుకునే వాళ్ళు గెలిచిన తర్వాత ప్రజా జీవితంలో నాయకులుగా తిరగడం హాస్యాస్పదం అని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రిక సమావేశంలో తెలియజేశారు.అదే విధంగా ఓటర్లు కూడా రాజకీయంగా ఎదగమే లక్ష్యంగా వారు చేసే కుట్రలకు లొంగకుండా,గెలవడానికి పంచే డబ్బులకి, మద్యం తీసుకొని మరీ,తదుపరి రాజకీయ నాయకులు చేసే మోసానికి సరైన నాయకుడుని ఎన్నుకొనే విధంగా ముందే ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరాస్వామి, శివ, శ్రవణ్, ఆప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్ట 8వ వార్సికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సోమవారం రోజున గోపనపల్లి గ్రామంలోని దేవుని గుట్ట పైనా శ్రీ పోచమ్మ మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేసి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం ను నిర్వహించి, నైవేద్యం సమర్పించి, ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అద్యక్షులు రవీంద్ర ప్రసాద్ దూబే , కోశాధికారి కె.నర్సింహ, కార్యదర్శి పి.నర్సింగ్‌రావు, తలారి పద్మ , అరుణ మొదలగు వారితో పాటు భక్త జనులు పాల్గొన్నారు.



# కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతిరెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 1**

మునగాల:మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామం నుంచి మాజీ సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు మాజీ ఎంపిటిసి గన్నభవానినరసింహారావు,ఆధ్వర్యంలో 200కుటుంబాల పైచిలుకు మునగాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి,సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు., కలకోవ గ్రామ బి ఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మండవ సత్యనారాయణ,బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు మండవ చిన్న సైదులు.అమరగాని వీరభద్రం, మాజీ5వ వార్డ్ మెంబర్ బచ్చు శ్రీను, పాతకోట్ల వెంకన్న,పనస శీను, తొండల ఉప్పలయ్య, కొంపెల్లి శ్రీను,పనస జయమ్మ. అనంతుల గోవిందమ్మ.కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కోదాడ మార్కెట్ కమిటీ నెంబర్ కాసర్ల కోటయ్య,కొలిశెట్టి బుచ్చి పాపయ్య,ఉప్పుల జానకిరెడ్డి, పనస విజయ్,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కట్స్ ప్రారంభం

**పిఎస్ ఆర్ సెంటర్ లో ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

యువత స్వయంకృషితో ఎదగాలని వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ సమీపంలో నిర్వాహకులు ఆల్దాస్ నాగార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కట్స్ మటన్, చికెన్ మాంసాహార దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన మటన్, చికెన్ ను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, పోలగాని బాలు గౌడ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బీరవోలు వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు మాద నవీన్, బైరు రమేష్, నర్సింగ్ కిరణ్, సోహెల్, రామకృష్ణ, బంటు, అఖిల్, పవన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

**జిల్లా డీ సీ సీ బీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి.**

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంనగర్ 25వార్డ్ కు చెందిన బంటు లక్ష్మి కి గత 6 నెలల క్రితం సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకున్న సందర్భంగా సోమవారం 17,500 రూపాయల చెక్ ను జిల్లా డీ సీ సీ బీ డైరెక్టర్ దొంగరి వెంక టేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరవాత వైద్య అవసరం ఉండి వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం అయ్యిందని,పేద ప్రజలకు వరంలా మారిందని,గత పాలకులు పేద ప్రజలకు సంబంధించిన చెక్కుల విషయంలో కూడా అవకతవకలు చేశారని,కానీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిరుపేదలకు తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందని అన్నారు. మూడో విడతలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను అన్ని గ్రామ పంచాయతీలలో గెలిపించుకొని క్వీన్ సీప్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 25వ, వార్డు ఇంచార్జ్ సులువ. చంద్రశేఖర్, హుజూర్ నగర్ ఉత్తమ్ సోషల్ మీడియా ఇంచార్జి దగ్గుపాటి బాబురావు,బంటు సతీష్, మాదాసు శశి,సైదా తదితరులు పాల్గొన్నారు.



# ములకలపల్లి నారాయణమ్మ కు శ్రద్ధాంజలి

**శ్రద్ధాంజలి ఘటించిన టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి శీతల రోషపతి, వివిధ నేతలు.**

నీలగిరి వార్త హుజూర్ నగర్

సి పిఎం సీనియర్ నాయకులు, అమర వీరులు ములకలపల్లి రాములు (హోటల్ రాములు)కోడలు ములకలపల్లి నారాయణమ్మ అనారోగ్యంతో గత నెల 21న మృతి చెందారు. సోమవారం నిర్వహించిన వారి ఇష్ట బంతి కార్యక్రమంలో ఆమె ఫోటోకు టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శీతల రోషపతి మాట్లాడుతూ ములకలపల్లి నారాయణమ్మ కుటుంబం గడిచిన 30 సంవత్సరాలకు పైగా రోడ్లపై హోటల్ వ్యాపారం చేస్తూ జీవనం సాగించిందని, నేటి వరకు వరకు వారికి సొంత ఇల్లు లేదని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి వారి కుటుంబాన్ని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త ములకలపల్లి మట్టయ్య,కుమారులు వీరబాబు,ఉపేందర్,కోడళ్ళు,మనవళ్లు, మనవరాళ్లు,వివిధ పార్టీ నాయకులు,ములకలపల్లి వెంకటేశ్వర్లు,లక్ష్మీ, నారాయణ,బుడిగ అప్పారావు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

పంచాయతి ఎన్నికలలో గ్రామాల్లో ఉత్సాహం కనిపిస్తోందని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ప్రజాపాలన పేరుతో ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలు చేరే విధంగా పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాదును మరియు తెలంగాణను దేశవ్యాప్తంగా ఒక మంచి స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. గత 10 సంవత్సరాల బిఆఆర్ ఎస్ పాలనతో పోల్చుకున్నా, గతంలో రాజశేఖర్ రెడ్డి కాలంలో ప్రజల కోసం అమలు చేసిన పథకాల తరువాత ఇటువంటి పారదర్శక ప్రజా పాలన ఇప్పుడు మాత్రమే కనిపిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కె సి ఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించిన సమయంలో పేదవారికి స్వంత ఇల్లు కట్టించలేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దాదాపు 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చి, పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ఆర్థికంగా బలహీనమైన రాష్ట్రాన్ని తిరిగి పటిష్టం చేస్తున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, వడ్లకు బోనస్, ఉద్యోగాల భర్తీ వంటి సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు



చేస్తోందని చెప్పారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం నాసిరకం చీరలు పంచగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందజేస్తోందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు గెలుపు వరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపునకు నిలబడిన ప్రతి అభ్యర్థిని ఎకగ్రీవం చేయాలని ప్రజలను కోరారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పార్టీ నాయకులు పూర రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, ఫరూక్, వల్దాసు దేవేందర్, నేరెళ్ల వేణుమాధవ్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, బానాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# వెయ్యి మంది మహిళలచే హారతి ఆడియో లాంచ్

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆల్ ఆర్ట్స్ డెవలప్మెంట్ సొసైటీ మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆల్ ఆర్ట్స్ సొసైటీ మరియు శ్రీ లలిత వాసవి స్త్రీ శక్తి సమూహం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ నరహరి మణికంఠ రచించి ఆలకించిన పాట ఆడియో లాంచ్ మరియు1000 మంది మహిళలచే హారతి ప్రోగ్రాం లో" వాసవి స్త్రీ శక్తి" పురస్కారాన్ని అందుకున్న మన దేవరకొండ వాసవి మహిళలు చీదళ్ళ శ్రీదేవి పందిరి జ్యోతి సముద్రాల రేణుక



# ప్రజలకు టీవీఎస్ సేవలు చేరువ కావాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రజలకు చేరువయ్యేలా టీవీఎస్ కంపెనీ వారి సేవలను అందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీసాయి టీవీఎస్ షో రూమ్ లో టీవీఎస్ కంపెనీ వారి నూతన స్కూటర్ ఎన్‌టార్క్ 150సీసీ లో రెండు మోడల్ స్కూటర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. టీవీఎస్ కంపెనీ వారి వివిధ రకాల బైక్స్, స్కూటర్లు మంచి ప్రజాదరణ పొందాయని అన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం టీవీఎస్ కంపెనీ టిఎం రవితేజ, లక్ష్మీ సాయి టీవీఎస్ షో రూమ్ నిర్వాహకులు కర్నాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌లో శక్తివంతమైన 150 సీసీ ఇంజిన్, లేటెస్ట్ అధునాతన ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. టీవీఎస్ ఎన్‌టార్క్ ఆకర్షణీయమైన డిజైన్ తో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మంచి మైలేజ్ తో పాటు పలు రకాల స్టైలిష్ కలర్స్ లో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరెని చంద్రశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ. అంజద్ అలి, మున్సిపల్





మాజీ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్, లక్ష్మీ సాయి టీవీఎస్ షోరూం నిర్వాహకులు కర్నాటి నాగేశ్వరరావు,లక్ష్మీ నాగవాణి, షోరూం ఇంచార్జ్ పూర్ణ చందర్, అసిస్టెంట్ మేనేజర్ శివ, సేల్స్ మేనేజర్ విజయలక్ష్మీ, సిబ్బంది బాలు, ధరణి, అనూష, స్రవంతి, అయోషా తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ డివిజన్ బ్లియాస్ (బి ఎం ఎస్) మొట్టమొదటి డివిజన్ అధ్యక్షుడికి సన్మానం

**ఘనంగా సన్మానించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన అధ్యక్షులు కార్యవర్గం**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో 2002 నుండి ఎల్ఐసి ఏజెంట్గా ప్రస్తానాన్ని ప్రారంభించిన చింతపల్లి మండలంలోని వెంకటంపేట గ్రామానికి చెందిన కాయతి బుచ్చిరెడ్డి బ్లీయాస్ ( బి ఎం ఎస్ ) సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికై మొట్టమొదటిసారి దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయానికి రావడంతో అధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య తో పాటు నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాయితి బుచ్చి రెడ్డి సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు బ్లియాస్ ( బి ఎం ఎస్ ) ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి బిఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ సపవత్ నిరంజన్, సిహెచ్. రంగయ్య ఎస్ సి జెడ్ ఈ సిమెంబర్,దేవరకొండ బ్లియాస్ (బిఎంఎస్ )అధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మద్దెల వెంకటయ్య, ఆర్గనైజర్ కొడిదల దశరథ, ముఖ్య సలహాదారులు బెజవాడ శేఖర్, నీలా లక్ష్మయ్య ,లీగల్ అడ్వైజర్ ఆంజనేయులు కాయతి సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విజయరాఘవపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సోమపంగు సైదులు నామినేషన్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 01

మునగాల: మండల పరిధిలోని సోమవారం నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది, ముందుగా గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, రేపాల క్లస్టర్ కేంద్రంలో విజయ రాఘవపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సోమపంగు సైదులు,నామినేషన్ వేయడం జరిగినది, రేపాల గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎలక్షన్ రిటర్నింగ్ అధికా రులకు నామినేషన్ పత్రాల ను సమర్పి ంచిన అనంతరం సోమపంగు సైదులు, మాట్లాడుతూ జనరల్ స్థానంలో నాకు ఈ అవకాశం కల్పించినందుకు సుదీర్ఘకాలం పార్టీకి విధేయుడనై ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటూ పార్టీకి సేవలు చేస్తూ ఉన్న నేను విజయరాఘవపురం గ్రామ ప్రజలకు సుపరి చితుడను అందరికీ చేదోడు వాదోడుగా ఉండి కలిసిమెలిసి ఉన్న నన్ను విజయరామపురం సర్పంచ్ అభ్యర్థిగా ఆదరించాలని కోరారు, గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సలహాలు సూచనల ప్రకారం ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నన్ను ఆదరించి అండదండలు అందిస్తారనీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా బిఆర్ఎస్ పార్టీ విజయరాఘవపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చి న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నా గెలుపు కోసం అందరూ సహకరించి రాజకీయ పార్టీలకతీతంగా గ్రామప్రజలు సహకరించి నా గెలుపు కోసం కృషి చేయాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, బిట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# సర్పంచ్ ఎన్నికల్లో సూర్యాపేటజిల్లా లో రికార్డుస్థాయిలోనామినేషన్లు

**గ్రామపంచాయతీ సర్పంచ్ లకు రెండోస్థానంలో వికారాబాద్ జిల్లా వార్డుసభ్యుల విషయానికివస్తే రంగారెడ్డిజిల్లాటాప్!**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఇక తొలి దశ ఎన్నికల నామినేషన్లకు సంబంధించి సూర్యాపేట జిల్లాలో రికార్డుస్థాయిలో సర్పంచ్ పదవుల కు నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం మూడు దశల్లో ఎన్నికలను నిర్వహించనున్నారు. అయితే తొలి దశ ఎన్నికలకు డిసెంబర్ 11న పోలింగ్ జరగనుంది. తొలి దశకు సంబంధించిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ శనివారంతో ముగిసింది. తొలి దశలో ఎన్నికలు జరిగే 189 మండలాల పరిధిలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డులు ఉన్నాయి. సర్పంచ్ పదవుల కోసం 25,654 మంది నామినేషన్లు దాఖలు చేయగా, వార్డు సభ్యుల కోసం 82,276 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

**గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు రెండో స్థానంలో వికారాబాద్ జిల్లా**

ఇక తొలి దశ ఎన్నికల నామినేషన్లకు సంబంధించి సూర్యాపేట జిల్లా లో రికార్డు స్థాయిలో సర్పంచ్ పదవుల కు నామినేషన్లు దాఖలయ్యాయి 159 గ్రామ పంచాయతీలకు గానూ 1,387 నామినేషన్లు దాఖల య్యాయి ఇక రెండో స్థానంలో వికారాబాద్ జిల్లా నిలిచింది. ఈ జిల్లా పరిధిలో 262 పంచాయతీలు ఉండగా 1,383 నామినేషన్లు దాఖలయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో 1,239 నామినేషన్లు దాఖలు కాగా, ఈ జిల్లా మూడో




స్థానంలో నిలిచింది.

**వార్డు సభ్యుల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా టాప్!**

వార్డు సభ్యుల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా టాప్‌లో నిలిచింది. 1530 వార్డులకు గానూ 4,540 మంది నామినేషన్లు సమర్పించారు. వికారాబాద్ జిల్లాలో 2,198 వార్డుల కు గానూ 4379 మంది పోటీ పడుతున్నారు. ఇక సర్పంచ్, వార్డు మెంబర్ల యొక్క నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# రెచ్చగొట్టేవ్యాఖ్యలు చేసే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై

నాంపల్లి నీలగిరి వార్త డిసెంబర్ 01:

ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా సోషల్ మీడియాలో ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోస్టులు పెట్టిన కట్టిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ కె, లింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలో కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా ప్రజాశాంతి భంగం కలిగే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోస్ట్ పెట్టిన రాజకీయాల దూషణలో జరిపిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు మండలంలోని ప్రజలు ఎన్నికల కోడ్ ని దృష్టిలో ఉంచుకొని శాంతియుత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగేలా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## బాలికలు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి- సీఐ మురళి

**ముదిగొండ, డిసెంబర్ 1, నీలగిరి వార్త.**



విద్యార్థినులు, ముఖ్యంగా బాలికలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమ చుట్టూ ఉన్న సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సీఐ మురళి పిలుపునిచ్చారు. ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలికల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ, బాలికలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు చెప్పడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధగా విని, తప్పనిసరిగా పాటిస్తూ, చదువుపై పూర్తి దృష్టి సారించినప్పుడే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని ఆయన బాలికలకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి చదవడంతో పాటు, తమ హక్కుల గురించి తెలుసుకోవాలని కూడా మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాలికలు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## సమన్వయంతో పనిచేయండి

### డీసీసీ అధ్యక్షుడు నూతికి మంత్రి పొంగులేటి పిలుపు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 1:**

జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అంటిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## వరంగల్ జిల్లా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయుబ్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అయూబ్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో వ్యూహాత్మంగా అడుగులు వేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వరంగల్ అధ్యక్షుడికి సూచించారు.



## బట్టల బజార్ శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా

### మోక్షద ఏకాదశి, గీత జయంతి ఉత్సవాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఈ రోజు మోక్షద ఏకాదశి, గీతా జయంతి సందర్భముగా 6-00 గంటలకు సుప్రభాత అనంతరం ఉదయం 9-00 గంటలకు స్వామి వారికి అభిషేకం నిర్వహించి నారు సాయంత్రం 5-00 గంటల నుంచి సామూహిక శ్రీమద్ భవద్గీత పారాయణం (18) అధ్యాయములు జరిపినారని ఆలయ ఈ.ఓ కిషన్ రావు మరియు ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసా చారి తెలిపారు. ఇందులో ఆలయ అర్చకులు సేవా సమితి సభ్యులు భగవద్గీత పారాయణ భక్తులు , భక్తులు పాల్గొన్నారు.



# అధికార పార్టీలో రెబల్స్‌తో రసవత్తరంగా స్థానిక ఎన్నికల సమరం!

**ముదిగొండ, డిసెంబర్ 1, నీలగిరి వార్త ప్రత్యేక కథనం.**

ముదిగొండ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా అధికార పార్టీ (కాంగ్రెస్)లోనే రెబల్ అభ్యర్థులు బరిలోకి దిగుతుండటంతో పల్లె రాజకీయాలు రసవత్తరంగా మారాయి.

**నామినేషన్ల వార్:**


అధికార పార్టీలో కలవరం అధికార పార్టీ టికెట్‌పై పోటీ చేసేందుకు నాయకులు పోటాపోటీగా నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. అయితే, పార్టీ మద్దతుతో బరిలో దిగుతున్న ప్రధాన అభ్యర్థులకు రెబల్స్ రూపంలో పెద్ద సవాలు ఎదురవుతోంది. "రెబల్స్ వద్దు, మాకే సపోర్ట్ చేయండి!" అంటూ ప్రధాన అభ్యర్థులు తమ ప్రత్యర్థులను బుజ్జగించేందుకు, మద్దతు కూడగట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ పరిణామంతో అభ్యర్థులలో కొంత ఆందోళన నెలకొంది.

**ఏకగ్రీవంపై 'ముడుపుల' మంత్రాంగం.**

కొంతమంది అవకాశవాదులు ఈ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు చూస్తున్నారు. ముడుపుల కోసం కొందరు నాయకులు ఎదురుచూస్తున్నారు. 'ఈ ప్రయత్నాలు సఫలం అయితేనే ఏకగ్రీవానికి ప్రయత్నాలు చేద్దాం' అనే ఆలోచనలో వారు ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరు, తమ ప్రయత్నాలు విఫలమైపోటీ చేయాల్సి వస్తే, 'ఖర్చుల' పేరుతో అభ్యర్థులపై గాలం వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ అవకాశవాద రాజకీయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

**సర్పంచ్ గెలుపు కన్నా... ఏకగ్రీవమే గొప్ప ఆనందం!.**

ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఆలోచనల్లో ఒక ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. సర్పంచ్‌గా గెలిచిన ఆనందం కన్నా... పార్టీలో అందరి మద్దతుతో తమ అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవం చేయించుకోవడాన్నే చాలా మంది గొప్ప విజయంగా భావిస్తున్నారు. ఇది మారుతున్న మానవాళి రాజకీయ వ్యూహాలు, ఆలోచనలకు అద్దం పడుతోంది.



**అభివృద్ధికి బాధ్యత వహించండి!.**

ఎన్నికల పోరు ఎలా ఉన్నా, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులకు ఒక ముఖ్య సందేశం ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా బాధ్యతగా సేవ చేసే అవకాశాన్ని ప్రజలు మీకు అందిస్తే, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయండి. ముదిగొండ పల్లెల్లో రగులుతున్న ఈ రాజకీయ సమరం తుది ఫలితం ఏమిటో చూడాలంటే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# రూ.135 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం





### బల్దియా అధికారులపై ఎం ఎల్ సి సారయ్య ఆగ్రహం-అట్టహాసంగా ప్రారంభమైన కౌన్సిల్ సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎం ఎల్ సి సారయ్య, పశ్చిమ ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట ఎం ఎల్ ఏ కె ఆర్ నాగరాజు హాజరయ్యారు. అనంతరం 30 ఎజెండా అంశాలకు కౌన్సిల్ లో కార్పొరేటర్లు చప్పట్లతో ఆమోదం. తెలిపారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరద వల్ల దెబ్బతిన్న నేపథ్యంలో ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం రూ.5 లక్షల కేటాయింపు, ప్రతి డివిజన్ కు 5 హైమాస్ట్ లైట్ ఏర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణకు బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు, అమృత్ 2.0 లో భాగం గా వచ్చే 20 సం.లకు సరిపడే అవసరాలకు అనుగుణంగా త్రాగు నీటి సరఫరా పనులు, నగర అభివృద్ధి పథకం కింద రూ. 50 కోట్లతో బహుళార్థకం గా ఉపయోగపడే పనులు, 66 డివిజన్ లలో 198 మంది వాలంటీర్ల ద్వారా తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాలు, వరదల్లో విస్తృత సేవలు అందించిన పారిశుద్ధ్య సిబ్బంది డ్రైవర్లకు ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయల అందజేసినట్లు, 100 టి పి డి (టన్స్ ఫర్ డే) సామర్థ్యంతో బయో మిథునైజేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారు.

**కమిషనర్,మేయర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ సారయ్య**

కార్పోరేషన్ అధికారులపై మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఏ ఒక్క అధికారి స్పందించడం లేదంటూ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ ఉందికౌన్సిల్ కు వచ్చే నేతలను బందిపోటు దొంగల్లా తనిఖీలు చేస్తున్నారు. బందోబస్త్ తనిఖీల పేరుతో పోలీసుల అత్యుత్సాహం మంచిది కాదన్నారు. అభివృద్ధిపై స్పందించని కౌన్సిల్ సమా వేశం ఎందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1982 నుండి రాజకీయంలో ఉన్న కౌన్సిలర్ గా చేశాను,మంత్రిగా చేశాను ఇదేనా మీరు చేస్తున్న అభివృద్ధి అంటూ సారయ్య ఎజెండా పేపర్లను చించివేసారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పై మంచి వాతావరణం లో చర్చ జరిగింది. వరద బాధితులకు 15 వేల రూపాయలు చెల్లించాం గుత్తేదారుకు పెండింగ్ బాకీలను చెల్లించామని,వరద నష్టం పై ప్రభుత్వంకు నివేదిక అందించా మని గత పదేళ్లలో గ్రేటర్ పరిధిలో అభివృద్ధి కుంటుపడిందని రెండేళ్లలో అనుకున్న దానికన్నా మించి అభివృద్ధి చేశామ న్నారు. గత ప్రభుత్వంలో నాయకులు కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులను కుడా సరిగ్గా వినియోగించుకోలేదని నిర్దిష్ట ప్రణాళిక లేకుండా కమీషన్ల కోసం గత ప్రభుత్వంలో నాయకులు పని చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెలబెట్టుకున్నామనివరంగల్ కు ఎయిర్ పోర్ట్ తీసుకొని వచ్చామని భద్రకాళి చెరువును పుడికతీత పనులు చేయడంతో పాటు నూతనంగా ఆయకట్టు నిర్మించామన్నారు. భద్రకాళి అమ్మవారి ఆలయంకు 30కోట్లతో మాఢవీధుల నిర్మిస్తున్నా మన్నారు. ఈ కౌన్సిల్ సమావేశం లో కమీషనర్ చాహత్ బాజ్ పాయి, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మాసూద్, వివిధ వింగ్ అధికారులు, వివిధ పార్టీల కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

**అత్యంత భారీ పోలీస్ బందోబస్త్.**

గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కార్యాలయం లో జరిగిన కౌన్సిల్ సమావేశానికి సోమవారం అత్యంత భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం పూర్తిగా ఖాకిల చేతుల్లో తీసుకున్నారు. కౌన్సిల్ కు వచ్చే ప్రతి కార్పొరేటర్ ను క్షుణ్ణంగా పేరు అడిగి తమ దగ్గర ఉన్న జాబితాలో చెక్ చేసుకుని లోపలికి పంపారు. ఒక దశలో ఎం ఎల్ సి సారయ్య సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఎవరైనా నక్షలైట్స్ ఉన్నారా.... ఎందుకు ఇంత బందోబస్త్ ఏర్పాటు చేసారు..... ఎవరు ఈ విధంగా ఏర్పాటు చేశారు. వెంటనే వెళ్ళండి.... అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్చి 2026 నాటికి అభివృద్ధి పనులు పూర్తి

### ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్1:**

మార్చి 2026 నాటికి ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాది మున్నేరు వరదల వల్ల వేలాది ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రతి సంవత్సరం వరదల కారణంగా ఖమ్మం నగరంలో 10 డివిజన్ల ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడ్డంకిగా మారిన భూసేకరణ సమస్య, భూ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ నిర్దిష్ట గడువు మార్చి 2026 లోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. ఎస్టీపి నిర్మాణం, కేబుల్ బ్రిడ్జ్ దగ్గర రోడ్డు వెడల్పు పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, 10 రోజులలో భూములు సంబంధిత ఏజెన్సీలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, హైదరాబాద్ లోని దుర్గం చెరువు, కరీంనగర్ లోని మానేరు నదిపై కేబుల్ బ్రిడ్జి లను తన హయాం లోనే మంజూరు చేశానని, నేడు ఖమ్మంలో మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, మిగిలిన రెండు బ్రిడ్జిల కంటే మున్నేరు కేబుల్ బ్రిడ్జి పెద్దదని అన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద పర్యాటకంగా కూడా అభివృద్ధి జరిగేలా టూరిజం ప్యాకేజీ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే బెస్ట్ గా ఉండే విధంగా కేబుల్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాలపేట, బల్లేపల్లి, ఖానాపురం చెరువుల నుంచి వర్షాకాలం వరద నీరు అధికంగా వస్తుందని, దీని నియంత్రణకు 200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని అన్నారు. 10 రోజులలో ఎస్టిపి నిర్మాణ పాయింట్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం మణిహారంగా ఉండేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 2న కొత్తగూడెం జిల్లాలో జరుగనున్న సీఎం టూర్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికంగా ఖనిజాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేదని, ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పంపిన ప్రతిపాదన ఆమోదించిన సీఎం కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం జరిగిందని, దీనినీ సీఎం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతి ప్రమాణ స్వీకార వేళ ఖమ్మంలో కాంగ్రెస్ భారీ వాహనాల ర్యాలీ

- 100కిపైగా కార్లు, 300కి పైగా ద్విచక్రవాహనాలతో శ్రీ శ్రీ సర్కిల్ నుంచి సంజీవ్ రెడ్డి భవన్ వరకు
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు కటికల రాజేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం : ఖమ్మం నగరం సోమవారం కాంగ్రెస్ ర్యాలీతో కోలాహలం సంతరించుకుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేసుకుంటున్న సందర్భంగా... తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు కటికల రాజేష్ నేతృత్వంలో భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. శ్రీ శ్రీ సర్కిల్ నుంచి సుమారు 100 కార్లు... 300కు పైగా ద్విచక్ర వాహనాలతో ప్రారంభమైన ఈ ర్యాలీ రోటరీ నగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, పాత కలెక్టరేట్, జెడ్పీ సెంటర్, పాత ఎల్ఐసీ ఆఫీస్, వైరా రోడ్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్‌లోని సంజీవరెడ్డి భవన్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. ర్యాలీ జెడ్పీ సెంటర్ కు చేరుకోన్న సమయంలో భారీ గజమాల వేసి నూతి సత్యనారాయణను కటికల రాజే ష్ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బాధ్యతలు స్వీకరించాక నూతి సత్యనా రాయణకు రాజేష్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.ర్యాలీ సాగిన ప్రతి చోటా కాంగ్రెస్ కార్యకర్తలు నూతి సత్యనారాయణకు ఘన స్వాగతం పలి కారు. ఆయన కదులుతున్న వాహనం మీద పూల వర్షం కురిపిస్తూ తమ అభి మానాన్ని వ్యక్తం చేశారు. బాణాసంచాలు కాలుస్తూ... కార్యకర్తలు జై కాంగ్రెస్ నినాదాలు చేయడంతో ఖమ్మం నగరం మొత్తం పండుగ వాతావరణం సంతరిం చుకుంది...



# శ్రీ గోవిందరాజ స్వామి గోవిందాద్రి గోశాల లో వైభవంగా గీతా జయంతి ఉత్సవాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం రోజున గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని మన గోవిందరాజస్వామి దేవస్థానంలో గల గోవిందాద్రి గోశాల యందు ఉమ్మడి వరంగల్ జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో గీతా జయంతి మహోత్సవం నిర్వహించబడినది .శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి గోవిందాద్రి గోశాల వ్యవస్థా పకులు వరయోగుల లక్ష్మణ స్వామి పర్యవేక్షణలో గీతా జయంతి మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించబడినది ముఖ్య అతిథులుగా రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ విచ్చేసి భక్తులచే భగవద్గీత విష్ణు సహస్ర నామ పారాయణ అని ప్రారంభించబడినది పై కార్యక్రమంలో గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ గ్రూప్ పర్యవేక్షకులు శ్రీ గరినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మహిళామణులు పురుషులు విచ్చేసి గీత జయంతి మహోత్సవ సందర్భంగా సామూహిక భగవద్గీత విష్ణు సహస్రనామ పారాయణాన్ని నిర్వహించబడినది పై కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానంలో గల గోవిందాద్రి గోశాల యందు గీతా జయంతి మహోత్సవాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం మనందరి పూర్వజన్మ సుకృతమని అదే విధంగా ఈ గోవిందాద్రి గోశాల లో పెద్ద ఎత్తున గోవులతో నిర్వహించుచున్న శ్రీ వరియోగుల లక్ష్మణ స్వామిని కొనియాడుతూ గోసేవే గోవిందుడు సేవగా భావించి నిస్వార్థంగా గోవిందాద్రి గోశాల మన వరంగల్ జిల్లా లోనే పెద్ద ఎత్తున ఈ గోశాల నిర్వహించుచున్న వారియోగుల లక్ష్మణ స్వామిని అభినందించడం జరిగినది రాబోయే రోజులు మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని ఈ గోవిందరాజస్వామి దేవస్థానంలో గల గోవిందాద్రి గోశాలకు తీసుకువచ్చి ప్రభుత్వ పరంగా ఈ గోశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలపడం జరిగినది పై కార్యక్రమంలో శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ పాలకమండలి సభ్యులు శ్రీమతి గూడా శారద గుల్లపల్లి రామకృష్ణ దౌడు నాగరాజు అదే విధంగా ఠాగూర్ బజరంగ్ సింగ్ లతోపాటు భక్తులు వికాస తరంగిణి సభ్యులు, వికస తరంగిణి కార్యకర్త చెన్నూరి నటరాజ్ పెద్ద ఎత్తున విచ్చేసి పై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించబడినది ముఖ్య అతిథులకు శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వలయోగుల లక్ష్మణ స్వామి గారు శ్రీ గోవిందరాజ స్వామి శేష వస్త్రములతో ఘనంగా సన్మానించడం జరిగినది తరువాత గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని గీతా పారాయణం విష్ణు సహస్ర నామ పారాయణాన్ని పఠించిన భక్తులకు తీర్థ శేఠగోప ప్రసాదములు అందించారు.



# ఏసిబి అధికారి ముసుగులో వసూళ్ళకు పాల్పడుతున్న






## ఐదుగురి ముఠా సభ్యుల అరెస్టు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏసిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా,మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు ఐదు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసు, వయస్సు 45 సం.లు, వేలమద్ది గ్రామం, నల్లమాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 2. నవీన్ , హరోహళ్లీ తాలుకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, 3. మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగుళూర్, కర్ణాటక, 4. మురళి, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం, 5. %చీ%. ప్రసన్న, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా, ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో వున్నారు.ఈ అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవులో పనిచేస్తున్నప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డి.ఎస్పీనంటూ ఫోన్ చేసి "మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుండి బయట పడాలంటే డబ్బులు ఇవాల్సి వుంటుంది" అని బెదింపులకు పాల్పడి సులభంగా డబ్బు సంపాదించాలకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీనంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.ప్రధాన నిందితుడున శ్రీనివాసులును పోలీసులు విచారించగా, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చూట్టాడు. మరో కొద్ది రోజులు నిందితుడు నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యులను టార్గెట్ గా చేసుకొని వారి వద్ద దొంగ సొత్తు దాచి ఉంచారని బెదిరించి వారి నుండి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడటంతో సుమారు 50 కేసుల్లో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించారు. జైలులో నిందితుడు తన వ్యవహార శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించారు .నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం మళ్ళీ సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నకిలీ ఎసిబి డీ.ఎస్పీగా అవతారం ఎత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు అయి సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11 కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021 సంవత్సరంలో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 02 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు .ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో వున్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్ గోవాలో కాసినోలలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు.ఘరానా మోస గా డిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవిత ని, వరంగల్ ఎసిపి ఎన్. శుబం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్ మరియు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్ మరియు ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్ లను టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పి.ఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.

## ధర్మసాగర్ లోని విజయ డెయిరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


హనుమకొండ ధర్మసాగర్ లోని విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్-ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం సందర్శించారు.డెయిరీ యూనిట్ లో ఎంత కెపాసిటీ తో పాల శీతలీకరణ చేస్తున్నారని, నాణ్యత పరీక్షలు, ఏయే గ్రామాల నుండి పాల సేకరణ చేస్తున్నారని, ఈ యూనిట్ పరిధిలో ఎన్ని బీఎంసీయూలు ఉన్నాయనే వివరాలను కలెక్టర్ అడగగా..విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఈ యూనిట్ 2008 లో 3000 లీటర్ల కూలింగ్ కెపాసిటీ తో స్థాపించారని, ప్రస్తుతం ధర్మసాగర్, వేలేరు మండలాల లోని 20 గ్రామాల నుంచి రోజు 1700 లీ..పాల సేకరణ జరుగుతుందని, వివిధ గ్రామాల నుంచి ఇక్కడికి చేరుకున్న పాలను శీతలీకరణ చేసి న తరువాత ప్రతిరోజు పాలను హనుమకొండ అలంకార్ జంక్షన్ లోని సమీపంలో ఉన్న విజయ డెయిరీ ప్లాంట్ కి తరలించి ప్రాసెసింగ్ చేసి, ప్యాకెట్ ల రూపంలో వినియోగ దారులకు అందించడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. అదేవిదంగా పాడి రైతులకు చెల్లిస్తున్న పాల బిల్లుల విధానం, చెల్లింపుల ప్రక్రియపై సమగ్ర సమాచారాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.ధర్మసాగర్ బీఎంసీయూ పరిధిలోని పాల సొసైటీ అధ్యక్షులు ,పాడి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై జిల్లా కలెక్టర్ కు రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, మేనేజర్ నాయక్, సొసైటీ అధ్యక్షులు సురేందర్, మహేందర్, బిక్షపతి, సతీష్,సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పిఆర్ఓగా డా. ఆదిరెడ్డి నియామకం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల అధికారిగా పి ఆర్ ఓ జర్నలిజం విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి నీ తిరిగి నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సోమవారం తన ఛాంబర్‌లో అధికారిక ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ,"డా. ఆదిరెడ్డి 2002 నుండి రెండు దఫాలుగా 23 సంవత్సరాలు పౌర సంబంధాల అధికారిగా కళాశాల ప్రతిష్టను విశ్వవిద్యాలయ పరిధిలోనూ, సామాజిక వర్గాల్లోనూ సమర్థంగా విస్తరించారు. విద్యా రంగ పురోగతిని, విద్యార్థుల సాధనలను, విభాగాల కార్యాచరణను ప్రజలకు చేరవేయడంలో ఆయన పాత్ర అపారము. కళాశాల అభివృద్ధి దిశలో ఆయన అనుభవం ఎంతో మేలు చేస్తుందన్న నమ్మకంతో మరోసారి పిఆర్ఓ బాధ్యతలు అప్పగిస్తున్నాము" అని పేర్కొన్నారు.ఉత్తర్వులు అందుకున్న అనంతరం డాక్టర్ ఆదిరెడ్డిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, డాక్టర్ జితేందర్, హరికుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.డాక్టర్ ఆదిరెడ్డి మాట్లాడుతూ,"కళాశాల విద్యాంస్కృతిక పురోగతిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పిఆర్ఓగా బాధ్యతాయుతంగా పని చేస్తాను. అకాడమిక్, పరిశోధనా, విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలను సమాజానికి చేరవేయడంలో పారదర్శకతను కొనసాగిస్తాను" అన్నారు.డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి పిఆర్ఓగా తిరిగి నియమించబడటం పట్ల కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.





## స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం సంగెం మండలం బాలు నాయక్ తండా గ్రామం నుండి బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ తిరుపతి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బానోతు శ్రీను, బానోతు బాలు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, పాత కొత్త తేడా లేకుండా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డా ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో బానోతు వీరు, బానోతు రాజు, బుజేందర్, వెంకటేష్, గోపి, బద్రు, మోహన్ దాదాపు 30 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం విశ్వశాంతి కోరి ఈఓ ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం, విశ్వ శాంతి కోరి ఆలయ ఈఓ రమాదేవి స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శాంతి హోమం కూడా నిర్వహించారు ఇచట ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య విలువల రక్షణ మా బాధ్యత తూము రవీందర్ పటేల్

ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నామినేషన్ కేంద్రాల పర్యవేక్షణ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 1**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, సమస్యలేకుండా సాగాలనే ఉద్దేశంతో అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ సోమవారం మండల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణ నిర్వహణ, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులను ప్రశ్నించిన తాసిల్దార్, ఎన్నికల నియమాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు, అనుచరులు ఎలాంటి అల్లర్లు, గుంపులు, శబ్ద పరికరాలు ఉపయోగించకుండా నియమావళిని పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా జరగాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అభ్యర్థులు, అధికారులు అందరూ సహకరించాలి. ఎవరికీ అన్యాయం జరగకుండా నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షిస్తాం" అని తెలిపారు.




## రుద్రంగిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనం తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు ఆపి క్షుణ్ణంగా చెక్ చేశారు. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా సహకరించారు ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.







## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలుకండువా

కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు గుడ్ల మైసయ్య సుమారు 20 మందితో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యకులు వాకులభరణం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సొయినేని కర్ణాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం మల్లేశం,గంగ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల భద్రత పటిష్ఠం తనిఖీలు ముమ్మరం, కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసుల పటిష్ట నిఘాపాత వాహనదారులు అలర్ట్: పత్రాల రెన్యువల్ తప్పనిసరి, లేదంటే భారీ జరిమానాలు!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ట్రాఫిక్ పోలీసులు వేములవాడ పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రధాన కూడళ్ళు, అంతర్రాష్ట్ర మార్గాలపై చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కరెన్సీ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు ?50,000కు పై మించి నగదును ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకుపోవడం నిషేధమని స్పష్టం చేశారు. అంతకుమించి నగదు తీసుకువెళ్లాల్సి వస్తే, దానికి సంబంధించిన సరైన ఆధారాలు (రసీదులు, బ్యాంక్ పత్రాలు) తప్పనిసరిగా చూపించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను తప్పక పాటించాలని ఎస్ఐ రాజు కోరారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సామగ్రి, మద్యం, నగదు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు. పాత వాహనదారులు అలర్ట్: పత్రాల రెన్యువల్ తప్పనిసరి, లేదంటే భారీ జరిమానాలు

**మోటారు వాహన చట్టం కింద వాహనాల కాలపరిమితిపై ట్రాఫిక్ పోలీసుల కీలక సూచన**

ఎన్నికల తనిఖీలతో పాటు, మోటారు వాహన చట్టం నిబంధనల అమలుపై కూడా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా, కాలపరిమితి (వ్యాలిడిటీ) ముగిసిన వాహన పత్రాలు కలిగి ఉన్న వాహనదారులు తక్షణమే వాటిని రెన్యువల్ చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ రాజు సూచించారు. మోటారు వాహన చట్టం-1988 సెక్షన్లు 39 మరియు 41 ప్రకారం, ప్రతి వాహనం రిజిస్ట్రేషన్ తప్పనిసరి. అలాగే, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలి. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొల్యూషన్ అండర్ కంట్రోల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ వాణిజ్య వాహనాలకు మరియు ఇన్సూరెన్స్ వంటి వాటి కాల పరిమితి ముగిసినట్లయితే, వాటిని వెంటనే రెన్యువల్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. గడువు ముగిసిన పత్రాలతో వాహనం నడపడం శిక్షార్హం. ఇటువంటి వాహనాలను రోడ్లపై నడిపితే, మొదటిసారి పట్టుబడితే భారీ జరిమానా, రెండోసారి అంతకంటే ఎక్కువ జరిమానాతో పాటు వాహనాన్ని సీజ్ చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. రోడ్డు భద్రత, చట్టాన్ని గౌరవించడం కోసం ప్రతి వాహనదారుడు తన పత్రాలను సరిచూసు కోవాలని ఎస్ఐ రాజు స్పష్టం చేశారు. లేనిపక్షంలో మోటారు వాహన చట్టం ప్రకారం చలానాలు విధించబడతాయి. వాహనదారులు రవాణా శాఖ వెబ్సైట్ ద్వారా సులభంగా తమ పత్రాలను ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకోవచ్చని ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు.









## తిమ్మాపూర్ మార్పు కోసం బిజెపికి అవకాశం ఇవ్వండి

తిమ్మాపూర్ బిజెపి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తక్కిటి దేవేందర్ రెడ్డిని గెలిపించండి... ఐంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి.... తిమ్మాపూర్ గ్రామంలో బిజెపిలోకి పలువురి చేరికల సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు....

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం బిజెపికి అవకాశం ఇవ్వాలని, పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలిచిన తక్కిటి దేవేందర్ రెడ్డిని గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం రోజున తిమ్మాపూర్ లో వివిధ పార్టీల కు చెందిన నాయకులు , కార్యకర్తలు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కాషాయ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. మండల కేంద్రంగా, ఉన్న తిమ్మాపూర్ ఏలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం దారుణమన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి గెలుపొందిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం పని చేసుకున్నారే తప్ప , తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన దాఖలాలు ఏమీ లేవన్నారు. మండల కేంద్రంగా, గ్రామపంచాయతీగా ఉన్న తిమ్మాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు.



తిమ్మాపూర్ దశ దిశ మార్పు బిజెపితోనే సాధ్యమని, అందుకే జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలిచిన తక్కిటి దేవేందర్ రెడ్డిని గ్రామ ప్రజలు బలపరిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర , బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి ఎడ్ల జోగిరెడ్డి , డిష్ రవి , రాజేందర్ రెడ్డి, రామ్ రెడ్డి లతోపాటు పార్టీలోకి నూతనంగా చేరిన తక్కిటి మధుసూదన్ రెడ్డి , నారాయణరెడ్డి , రాజశేఖర్ రెడ్డి , మనోహర్ రెడ్డి , క్రాంతి కుమార్ రెడ్డి , అనిల్ కుమార్ రెడ్డి , మదన మహేష్ చంద్ర , కొండ నాగరాజు , కసాడి కుమార్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ లో కూడా సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్).**

నాగిరెడ్డి లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎస్సీ కాలనీలో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణం పలు నిర్మాణ కార్యక్రమాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మణ్ ఠాకూర్ ఈ సందర్భంగా టాగూర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ విజన్ ఉన్న నాయకుడు అని తెలియజేశారు.



## రెసిడెన్సీయల్ పాఠశాలల ముందు వెలుస్తున్న వైన్స్ షాపులపై చర్యలు తీస్కోండి

వేములవాడ బిఆర్ఎస్వి విభాగం పోతు అనిల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వైన్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు వెతిరేకంగా వెలుస్తున్నాయిని పాఠశాలల కళాశాలల సమీపంలో పెడితే వాటి పై చర్యలు తీస్కొని వాటి ఎన్ ఓసిలను రద్దు చేయాలిని వేములవాడ కోరుట్ల బస్టాండ్ దగ్గరలో ఒక వైన్ షాప్ రెసిడెన్సీయల్ పాఠశాల కు అతి సమీపంలో వెలుస్తుందిని వెంటనే పరశీలన చేసి షాప్ యొక్క దూరని పెంచి పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలిని నిత్యం రాత్రి పూట విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకునేలా పరిస్థితి వచ్చే విధంగా షాపులు వుంటే వాటి పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో వినతిపత్రం అబ్కారి శాఖ ఎస్ఐ కి ఇవ్వడం జరిగిది చర్యలు తీస్కొని పక్షంలో ఏస్పీ గారి దృష్టికి తీసుకువెళతాంని చెప్పడం జరిగిది కార్యక్రమం తుమ్మల దిలీప్. రాకేష్. గూపు మధు. రాకేష్. శివ లు పాల్గొన్నారు




## అత్యవసర సమయంలో సిరిసిల్ల నుండి కరీంనగర్ కు వచ్చి అరుదైన రక్తం 28 వ సారి దానం చేసిన యువకుడు

రక్తదాతల అనుసంధాన కర్త గాలిపెల్లి కుమార్

శాశ్వత రక్తదాత రామగిరి రాకేష్ 28 సారి రక్తం ఇవ్వడం జరిగింది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుమన్ అను పేసెంట్ గర్రెపల్లి కి వాసి కి అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజి టివ్ ఫ్రెష్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ను సంప్రది%శీ%చగా వెంటనే స్పందించి రక్తదాతల అనుసంధాన కర్త గాలి పెల్లి కుమార్ కు కాల్ చేసి తెలపగా సామాజిక సేవకుడు శాశ్వత రక్తదాత రామగిరి రాకేష్ కి సమాచారం తెలుపగానే రాకేష్ గంట వ్యవధిలోనే సిరిసిల్ల నుండి కరీంనగర్ కు బైక్ మీద కరీంనగర్ బ్లడ్ బ్యాంక్ కి వచ్చి 28 వ సారి రక్తం ఇవ్వడం జరిగింది రాకేష్ అత్యవసర సమయంలో ఏ ప్లస్ రక్తం ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరం ఉంది అంటే తన సంత ఖర్చులు పెట్టుకొని రక్తం ఇచ్చి వస్తారు. ఇప్పటి వరకు రాకేష్ హైదరాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పట్టణాలలో రక్తదానం దానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన స్వర్గీయ రామగిరి శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు గారి కుమారుడు లిరామగిరి రాకేష్‌లిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సుల్తానాబాద్ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్, రక్తదాతల అనుసంధాన కర్త లిగాలిపెల్లి కుమార్ పేషెంట్ బందువులు, స్నేహితులు అభినందించారు.

## లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుంది

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

ఉమన్న గారి

రాజమోహన్ రెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు అధిక స్థానాలు గెలుపొందుతారని. లోకల్ బాడీలో బిజెపి సత్తా చాటుతుందని . గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తున్నామని రాజమోహన్ రెడ్డి తెలియజేశారు.



# బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గా మదాసు సంజీవ్ నియామకం



**కరీంనాన ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మాదాసు సంజీవ్ నియామకం అయ్యారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మనకమ్మతోట లోని బీసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు అధ్యక్షత వహించగా ముఖ్యాతిదిగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యామ్ కురుమ ల ఆదేశాల మేరకు బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గా మదాసు సంజీవ్ ను నియమించినట్లు తెలిపారు. బీసీ యువజన సంఘం ను జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ కార్పొరేషన్ పునరుద్ధరించి బీసీలకు రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బిసి యువకులను అధిక సంఖ్యలో పోటీలో నిలిపి గెలిపించుటకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గికురు రవీందర్, వరాల జ్యోతి, మాచర్ల అంజయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పర్శరామ్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, ఎడ్ల సురేందర్, మంతెన కిరణ్, వంగల రవి గోపాల్, బండారి మల్లయ్య, పెంట శ్రీనివాస్, బోనాల మల్లికార్జున్, కాయితోజు బ్రహ్మాచారి, కుసుంబ ఆదర్శ, పోకల విజయ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



# అంతర్గాం లో సర్పంచ్ నామినేషన్‌ల జాతర

**నిలగిరి వార్త: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 1:**

అంతర్గాం మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఉదయం నుంచే అభ్యర్థులు అనుచరులతో భారీ ర్యాలీలు, నామినేషన్ కేంద్రాలను చేరుకున్నారు. డప్పులు, వాయిద్యాలు, పూలమాలలతో కేంద్రం ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడంతో పోటీ మరింత హెూరాహెూరీగా మారుతున్నది. గ్రామాభివృద్ధి మా లక్ష్యం. ప్రజల విశ్వాసం మా బలం. గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని అభ్యర్థులు తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అనుచిత సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేశారు. ప్రత్యేక బందోబస్తు చేపట్టాం అని ఎస్ఐ బోయ వెంకట్ చెప్పారు. మొత్తం ప్రక్రియను అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీవో వేముల సుమలత పర్యవేక్షించారు. రద్దీ తగ్గించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు, విలేజ్ అంతర్గాం కాంపెల్లి మౌనిక మల్లికార్జున్, దారవేణి సునీత పరమేశ్వర్, టిటిఎస్ అంతర్గాం గిట్ల శంకర్ రెడ్డి, ఆలకుంట సంజీవ్, కడియాల సుబ్రహ్మణ్యం, ఇండివెల్లి విజయ్, మురుమూరు మగ్గిడి ఉమాదేవి సాగర్, ఆకెనపల్లి మెరుగు రజిత పోశం.



# టిటిఎస్ అంతర్గాంని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**సర్పంచ్ అభ్యర్థి ఆలకుంట సంజీవ్**

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 1 :**

అంతర్గాం మండల కేంద్రంలో సోమవారం సర్పంచ్ పదవికి ఆలకుంట సంజీవ్ ఘనంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో అనుచరులతో ర్యాలీగా నడిచి వచ్చిన సంజీవ్ నామినేషన్ వేయడంతో కేంద్రం వద్ద ఎన్నికల హెూరాహెూరీ వాతావరణం నెలకొంది. డప్పు వాయిద్యాలు, పూలమాలలతో సంజీవ్‌కు అనుచరులు ఘన స్వాగతం పలికారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన సంజీవ్ గ్రామాభివృద్ధి దృష్ట్యా తనకున్న విద్యా పరమైన అవగాహనను ప్రజాసేవకు ఉపయోగిస్తానని చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన తాను పారదర్శకతే ప్రధాన ఆయుధంగా ప్రజలకు సేవ చేయాలని సంకల్పించానని ప్రకటించారు. నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ప్రణాళికలు సర్పంచ్‌గా ప్రజలు గెలిపిస్తే గ్రామం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళల సాధికారతకు హామీ గ్రామ మహిళలకు స్వయం ఉపాధి, చిన్నతరహా వ్యాపారాల అభివృద్ధి కోసం పథకాలు అమలు చేస్తానని తెలిపారు. మహిళా సంఘాల బలపరచడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. శుభ్రత పారిశుద్ధ్యం ఆరోగ్య రక్షణ గ్రామంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు శుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ బలోపేతం చేసి అమలు చేస్తానని సంజీవ్ స్పష్టం చేశారు. రోడ్లు మంచినీటి సరఫరా లైటింగ్ ప్రధాన ఎజెండా అంతర్గాం గ్రామంలో రహదారి అభివృద్ధి, మంచినీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటును అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటా అని తెలిపారు. అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్లడమే తన ధ్యేయమని సంజీవ్ హామీ ఇచ్చారు.



# అగ్ని ప్రమాదం లో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బాణాల కుమార్ స్వామి జిల్లా అధ్యక్షులు హుమన్ రైట్స్**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



తెలంగాణ లోనే అతి గొప్ప పుణ్యక్షేత్రమైన కొండగట్టులో రాత్రిపూట జరిగిన భారీ అగ్నిప్రమాదంలో స్థానికులకుతీవ్రంగా ఆస్తి నష్టం జరిగింది. బతుకు తేరు కోసం వచ్చిన మధ్యతరగతి కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో రొడ్డున పడ్డాయాని బాణాల కుమార్ స్వామి ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. నిరుపేదలైన మధ్యతరగతి 38 కుటుంబాలు పైన షాపులు దగ్ధం కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. స్థానిక అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఇంత పెద్దగా అస్థి నష్టం జరిగేది కాదని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా చాలామంది భక్తులు కొండగట్టు దర్శనం చేసుకోవడం వచ్చినారు, భక్తులు చిన్న చిన్న పిల్లలు వస్తువులు కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో ప్రతి షాపు యజమానులు దాదాపు లక్షల రూపాయలు సామాగ్రిని కొనుగోలు చేసి నిలువ పెట్టుకున్నారు. అగ్ని ప్రమాదం జరగటం వలన నష్టం జరిగింది ప్రభుత్వం వెంటనే బాధితుల కుటుంబాలను అదుకోవాలి ప్రతి కుటుంబానికి జరిగిన నష్టాన్ని గుర్తించి విచారణ చేసి పేద కుటుంబాలను ఆదుకోవాలని బాణాల కుమార్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**ఐఎంఏ కరీంనగర్ ఆధ్వర్యంలో..**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా సీవీఎం కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే పార్కు నుంచి ప్రారంభమైన ప్రదర్శన తెలంగాణ చౌరస్తా, ప్రతిమ మల్టిప్లెక్స్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వద్ద ముగిసింది. సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ ఈ సంవత్సరం నిర్ణయించిన థీమ్ "ఓవర్‌కమింగ్ డిస్రప్షన్, ట్రాన్స్‌ఫార్మింగ్ ది ఎయిడ్స్ రెస్పాన్స్" అని గుర్తుచేశారు. వ్యక్తిత్వ వికాసం, నీతి–నిబంధనలకు కట్టుబడి ఉండడం వంటి జీవన విలువలు ఎయిడ్స్ వంటి వ్యాధులను నివారించడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అకుల శైలజ మాట్లాడుతూ, ఎయిడ్స్ సోకిన కుటుంబాలు ఇప్పటికీ సమాజంలో వివక్షను, సామాజిక ముద్రను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక–సామాజిక సమస్యలను సమాజం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిడ్స్ గుర్తింపు, చికిత్స కోసం అందుబాటులో ఉన్న యాంటీ రెట్రో వైరల్ చికిత్స (ఏఆర్‌టీ ) సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.




కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డాక్టర్ వర్సి, డాక్టర్ నీలిమ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డర్మాటాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజిబాబు, డాక్టర్ రమేష్ కొల్లూరి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సునిల్ రెడ్డి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీతా రెడ్డి, డాక్టర్ రవికాంత్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ ఆదేపు సైలజ, సీవీఎం చైర్మన్ డాక్టర్ చాట్ల శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ అందించడమే నా లక్ష్యం

**సర్పంచ్ అభ్యర్థి గీట్ల శంకర్ రెడ్డి**

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 1 :**

అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల వేడుక ఉత్సాహభరితంగా కొనసాగింది. సోమవారం సర్పంచ్ అభ్యర్థిగా గీట్ల శంకర్ రెడ్డి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన తన అనుచరులు, గ్రామస్తుల సందడి నామినేషన్ కేంద్రం వద్ద కనిపించింది. తరువాత మీడియాతో మాట్లాడిన శంకర్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామ ప్రజలకు పారదర్శకమైన, నిష్పాక్షికమైన, అండగా నిలిచే ప్రజాసేవ అందించడం నా లక్ష్యం" అని తెలిపారు. అంతర్గాం ప్రజల అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తానని, గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. "అంతర్గాం అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలి. నాకు మీ ఆశీర్వాదం, మీ మద్దతు అవసరం" అని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. నామినేషన్ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

**నీలగిరి వార్త - ఎల్లారెడ్డి ప్రతినిధి**

నాగిరెడ్డిపేట్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ పార్టీ శ్రేణులకు పదునైన దిశానిర్దేశం చేశారు. నాగిరెడ్డిపేట్ గ్రామంలోని తన నివాసంలో శ్రీధర్ గౌడ్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్ట నిరంతర సమీక్ష: కార్యకర్తలతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని సమీక్షించడం జరుగుతోందని శ్రీధర్ గౌడ్ తెలిపారు. అత్యధిక స్థానాలే లక్ష్యం: రాబోయే పోరులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని ఆయన కార్యకర్తలకు స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. లి సమష్టి కృషి అవసరం: కార్యకర్తలందరూ ఐకమత్యంతో, మరింత ఉత్సాహంతో పనిచేస్తే విజయం మనదేనని గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షుడి దిశానిర్దేశంతో తాము మరింత ఉత్సాహంగా పనిచేస్తామని కార్యకర్తలు ఏకగ్రీవంగా ప్రకటించారు.



# రాష్ట్ర దార్మిక పరిషత్ చైర్మన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ చైర్మన్ వంగపల్లి అంజయ్య విజయలక్ష్మి వివాహ దినోత్సవం

**పేదలకు అన్నదానం తోపాటు చీరల పంపిణీ**

**నీలగిరి వార్త ప్రతినిధి**




యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం కాచారం దేవాలయ వ్యవస్థాపకులు వాసవి మాత ఉపాసకులు తెలంగాణ రాష్ట్ర దార్మిక పరిషత్ చైర్మన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ చైర్మన్ వంగపల్లి అంజయ్య విజయలక్ష్మి దంపతుల 40 వ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐవిఎఫ్ యాదాద్రి జిల్లా పొలిటికల్ చైర్మన్ లెంకలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా దేవాలయంలోని మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకం తో పాటు అమ్మవారికి చీరేసారే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం అనంతరం చీరలు. తూవాలలు స్థానిక భక్తులకు అందజేశారు. ఈ నేపథ్యంలో స్థానిక సీనియర్ పాత్రికేయుడు వార్త నల్లబెల్లి మండల పాత్రికేయుడు గంగిశెట్టి నాగభూషణ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక దేవాలయ శాశ్వత ధర్మకర్త తాటిపల్లి రవీందర్ గుప్త సోదరులు . ఆలయ కమిటీ చైర్మన్ గందె శ్రీనివాస్ గుప్తా సభ్యులు పురం బద్రీనాథ్ మురికి మనోహర్రావు మార్త నాగేల్లి శ్రీనివాస్ స్థానిక హనుమాన్ భక్తులు అయ్యప్ప భక్తులు. దేవాలయ అర్చకులు మురళీమోహన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# మూర్మూర్ గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తా మగ్గిడి స్వరూప శ్రీనివాస్


**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 1 :**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో సోమవారం సర్పంచ్ పదవికి మగ్గిడి స్వరూప శ్రీనివాస్ ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, అభిమానులు ర్యాలీగా భాగస్వామ్యం కావడంతో నామినేషన్ కేంద్రం వద్ద ఎన్నికల సందడి నెలకొంది. డప్పులు, వాయిద్యాలు, పూలమాలలతో వారికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన స్వరూప శ్రీనివాస్ మాట్లాడుతూ"గ్రామ అభివృద్ధే నా ధ్యేయం. పారదర్శక పాలన, పేదల సంక్షేమం, ప్రాథమిక సౌకర్యాల కల్పన నా ప్రాధాన్యాలు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటాను. మీ ఆశీస్సులు, మీ ఓటు నాకు శక్తిగా నిలుస్తాయి" అని అన్నారు. ఈ సందర్భంగా మగ్గిడి స్వరూప శ్రీనివాస్ విజయం కోసం గ్రామ ప్రజలు, మహిళలు , యువత భారీ సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించారు.



# విరాట్ సెంచరీకి రోహిత్ సెలబ్రేషన్స్





సౌతాఫ్రికాతో తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ రాంచీ స్టేడియంలో బౌండరీల వర్షం కురిపించాడు. మళ్లీ పాత విరాట్?ను గుర్తుచేస్తూ, 120 బంతుల్లోనే 135 పరుగులు చేసి క్లాస్ శాశ్వతం అని చాటిచెప్పాడు. విరాట్ సెంచరీ మార్క్ అందుకోగానే బెబ్బులిలా గర్జిస్తూ మైదానంలో సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో విరాట్ సెంచరీని రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకున్న తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. 99 పరుగుల వద్ద విరాట్ ఫోర్ బాది సెంచరీ పూర్తి చేశాడు. దీంతో విరాట్ స్టేడియంలో సంబరాలు చేసుకుంటే, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ డ్రెస్సింగ్? రూమ్?లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సమయంలో రోహిత్ తన శైలికి భిన్నంగా కాస్త అగ్రెసివ్? మోడ్?లో కనిపించాడు. విరాట్ సెంచరీ చేయగానే లేచి నిలబడి చప్పట్లు కొడుతూ 'మాస్' లెవెల్?లో రోహిత్ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్?గా మారింది. తమ ఫామ్, ఫిట్?నెస్?పై సందేహాలు వ్యక్తం చేస్తున్న వాళ్లకు కౌంటర్ ఇచ్చినట్లుగా రోహిత్ రియాక్షన్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అయితే రో-కో ద్వయం ఇప్పుడు కేవలం వన్డేల్లోనే ఆడుతోంది. 2027 వరల్డ్?కప్?లో ఆడాలనే ఉద్దేశంతోనే ఈ ఇద్దరు స్టార్లు పూర్తి ఫిట్?నెస్? మెయింటెన్ చేస్తున్నారు. అయితే కొంతకాలంగా ఈ ఇద్దరు ఎంత గొప్పగా ఆడినా, వరల్డ్?కప్ నాటికి పరిస్థితులు మారతాయని, ఆ జట్టులో ఈ ఇద్దరూ ఉంటారని కచ్చితంగా చెప్పలేం అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తొలి వన్డేలో రోహిత్, విరాట్ రాణించడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. 'రో-కో ప్యూర్ ఫ్రెండ్?షిప్' అని, ఈ ప్రదర్శనతో తమ సత్తా చాటుకున్నారని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఈ మ్యాచ్?లో రోహిత్ శర్మ సైతం రాణించాడు. 51 బంతుల్లోనే 57 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇందులో 5 ఫోర్లు, 3 సిక్స్?లు ఉండడం విశేషం. రెండో వికెట్?కు రోహిత్- విరాట్ జోడీ 137 పరుగులు జోడించి, భారీ స్కోర్?కు పునాది వేసింది. అయితే యాన్సెన్ వేసిన టాస్ బంతిని అంచనా వేయలేక రోహిత్ ఎల్?బీడబ్ల్యూగా వెనక్కితిరగాల్సి వచ్చింది. ఈ మ్యాచ్?తో రో-కో జోడీ అరుదైన ఘతన సాధించింది. భారత్ తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్?లు ఆడిన జంటగా రోహిత్- కోహ్లీ నిలిచాడు. ఈ ఇద్దరూ ఇప్పటిదాకా 392 మ్యాచ్?ల్లో కలిసి ఆడారు. ఈ క్రమంలోనే దిగ్గజాలు సచిన్ తెందూల్కర్ - రాహుల్ ద్రవిడ్ (391 మ్యాచ్?లు)ను అధిగమించారు. ఇక ఈ ఇద్దరికీ రానున్న రెండేళ్లలో ఉన్న లక్ష్యం ఒకటే! ఫిట్?నెస్ కాపాడుకొని నిలకడగా రాణిస్తూ జట్టులో చోటును పదిలంగా ఉంచుకోవడమే. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో రోహిత్ ఫిట్?నెస్?కు మరింత ప్రాధాన్యం ఇస్తున్నాడు. బరువు తగ్గి విరాట్?తో పోటీ పడుతున్నాడు. వీళ్లు ఇలాగే రాణిస్తే, జట్టులో నుంచి తీసేయడానికి ఎవరూ ధైర్యం చేయరు.

# వన్డేలే నా ఫ్యూచర్..

## టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదు - విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు



దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో మొదలుపెట్టాడు. వన్డే కెరీర్ లో కోహ్లీకిది 52వ సెంచరీ. మ్యాచ్ తర్వాత, అతను టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వస్తాడా? అని గత కొంతకాలం నుంచి అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పాడు. జరిగిన తొలి వన్డేలో 135 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తర్వాత, కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెడుతున్నానని స్పష్టం చేశాడు. "ఇది ఇలాగే ఉండబోతోంది, నేను ఒకే ఫార్మాట్ ఆడుతున్నాను" అని కోహ్లీ చేసిన ఈ ప్రకటన రన్ మేషిన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటన్నది తేలిపోయింది. రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేసి తన 52వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఇప్పటికీ వైట్ బాల్ కింగ్ తానేనని మరోసారి నిరూపించాడు. అతని ఇన్నింగ్స్ భారత్‌ను పటిష్ట స్థితికి వెళ్లడంతో పాటు ఉత్కంఠపోరులో విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తారా అని ప్రశ్నించగా, కోహ్లీ ఏమాత్రం సంకోచించకుండా, ఇప్పుడు తన శరీరం, మనసు అవసరాలను అర్థం చేసుకున్నానని, ప్రస్తుతం ఒకటి కంటే ఎక్కువ ఫార్మాట్‌లు ఆడటం సాధ్యం కాదని స్పష్టం చేశాడు. టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పేశాడు.కొద్ది రోజుల క్రితం, బీసిసిఐ కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తిరిగి టెస్ట్ జట్టులోకి తిరిగి తీసుకురావాలని యోచిస్తోందని వార్తలు వచ్చాయి. ఇందులో కోహ్లీ, రోహిత్ పేర్లు ఉన్నాయి. 37 ఏళ్ల వయసులో కోహ్లీ మునుపటిలా అన్ని ఫార్మాట్లలో కొనసాగలేనని భావిస్తున్నాడు. మ్యాచ్‌కు ఒక రోజు ముందు తాను పూర్తిగా విశ్రాంతి తీసుకున్నానని, తద్వారా ఎనర్జీ నిలుపుకున్నానని చెప్పాడు. తన మనస్సు చురుకుగా ఉన్నంత వరకు, శరీరం ఫిట్‌గా ఉన్నంత వరకు, ఆట మరింత సులభం అనిపిస్తుందని" కోహ్లీ పేర్కొన్నాడు. పిచ్ ప్రారంభంలో బ్యాటింగ్‌కు ఈజీ అనిపించిందని, కానీ తర్వాత నెమ్మదించింది. అటువంటి పరిస్థితిలో, అవగాహన, షాట్ సెలక్షన్, అనుభవం చాలా ఉపయోగపడ్డాయి. ప్రాక్టీస్‌పై నమ్మకం ఉంచనని, తన మానసిక బలం, ఆటపై ఉన్న ఇష్టం, డెడికేషన్‌పై నమ్మకం ఉంచుతానని' కోహ్లీ స్పష్టం చేశాడు. తాను కేవలం వన్డేలు మాత్రమే ఆడాలని భావిస్తున్నట్లు కోహ్లీ స్వయంగా ప్రకటించాడు. అంటే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఒక్క ఫార్మాట్లోనే కొనసాగుతున్నట్లు ఇండైరెక్టుగా కోహ్లీ చెప్పకనే చెప్పేశాడు. దాంతో వన్డే వరల్డ్ కప్ వరకు కోహ్లీ ఆడతాడా అనే ఊహాగానాలకు చెక్ పెట్టాడు.కోహ్లీ ఇదే ఫిట్ నెస్ మెయింటైన్ చేస్తే ఈజీగా మరో మూడేళ్లు క్రికెట్ ఆటగలడు. అందులోనూ కేవలం ఒకే ఫార్మాట్లో ఆడుతున్నందున అంతగా ఒత్తిడి, అలసట సైతం అనిపించవు. మధ్యలో ఏడాదికి రెండు నెలలపాటు ఐపీఎల్ సీజన్ తో బిజీగా ఉంటాడు. కనుక వచ్చే వరల్డ్ కప్ కోహ్లీ లక్ష్యమని తేలిపోయింది. తొలి వన్డేలో రోహిత్ శర్మతో కలిసి 135 పరుగుల శతక భాగస్వామ్యం భారత ఇన్నింగ్స్ ను నిలబెట్టింది. కోహ్లీ సెంచరీ అయితే మరో లెవల్ అనిపించింది.

# ముచ్చల్‌కు ముందే ప్రేమ వ్యవహారం



క్రికెటర్ స్మృతి మంధానా, బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ వివాహం చివరి నిమిషంలో ఆగిపోవడం తెలిసిందే. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కుతారని పలాష్ తల్లి ఇటీవల మీడియాకు తెలిపారు. కానీ పలాష్ ముచ్చల్ ముందే ప్రేమ వ్యవహారం నడిపించాడని, మంధానాను మోసం చేశాడంటూ లవర్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. వాస్తవానికి పలాష్ ముచ్చల్, స్మృతి మంధానా నవంబర్ 23న వివాహం చేసుకోవాల్సి ఉంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు రెండు, మూడు రోజులు ఘనంగా జరిగాయి. వారి హల్దీ, మెహందీ, సంగీత్ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. కానీ, అకస్మాత్తుగా వారి పెళ్లి వాయిదా పడిందనే వార్తలు వచ్చాయి. స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీని కారణంగా, ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. స్మృతి తండ్రి ఆసుపత్రిలో ఉండటంతో, ఆ సమయంలో తాను పెళ్లి చేసుకోలేనంటూ మంధాన తన వివాహాన్ని వాయిదా వేసుకుందని సన్నిహితులు తెలిపారు. ఆ మరుసటి రోజే పలాష్ అస్వస్థతకు లోనయ్యాడని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పెళ్లి వాయిదా పడిన తర్వాత పలాష్ ముచ్చల్ తొలిసారి బయట కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ విమానాశ్రయంలో కనిపించాడు. అతను పూర్తి బ్లాక్ ఔట్ ఫిట్ లుక్ లో కనిపించాడు. పలాష్ బ్లాక్ షర్ట్, ప్యాంటు ధరించాడు. చేతిలో పుస్తకం, ఫోన్‌తో కనిపించాడు. పెళ్లి వాయిదా తరువాత తొలిసారి పలాష్ ముచ్చల్ కనిపించడంతో వీడియో చాలా వేగంగా వైరల్ అవుతోంది.స్మృతి మంధాన, పలాష్‌ల పెళ్లి వాయిదా పడిన తర్వాత, పలాష్ క్రికెటర్ స్మృతిని మోసం చేశాడని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పలాష్ ప్రేమించిన అమ్మాయితో చాట్ చేసినట్లు కూడా వైరల్ అయింది. దీనిపై పలాష్, స్మృతి మంధానా గానీ ఇంకా స్పందించలేదు. పలాష్ కజిన్ పలాష్‌కు మద్దతు ఇచ్చింది. పలాష్ తల్లి సైతం వారి పెళ్లి గురించి అప్‌డేట్ ఇచ్చింది. హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ, స్మృతి తండ్రికి ఆరోగ్యం బాగాలేని కారణంగా పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ మొదటగా చెప్పాడని ఆయన పలాష్ తల్లి అమితా తెలిపారు. స్మృతి మంధానకు తండ్రి అంటే చాలా ఇష్టమని, పలాష్ సైతం ఆయనను చాలా గౌరవిస్తాడని చెప్పారు. స్మృతితో ఉన్నట్లుగానే పలాష్‌తోనూ మంధాన తండ్రి ఎక్కువ సన్నిహితంగా ఉంటాడని తెలిపారు. స్మృతి, పలాష్‌ల పెళ్లి ఆగిపోయిందా, లేక వాయిదా వేశారా అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. మంధాన కుటుంబం నుంచి పెళ్లి గురించి ఎలాంటి స్పందన లేదు. కానీ పలాష్ వైపు నుంచి మాత్రం వివాహ వేడుక త్వరలో జరుగుతుందని చెబుతున్నారు.

# అరుదైన ఘనతను సొంతం చేసుకున్న రో-కో జోడి

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రాంచి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో.. టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు సాధించింది. అయితే తుది జట్టులో చోటు దక్కించుకున్న రో-కో జోడి ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీ.. భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో వీరు దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీని అధిగమించారు. సచిన్-ద్రావిడ్ జోడి టీమిండియా తరుపున 391 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బరిలోకి దిగారు. రాంచి మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో రో-కో ద్వయం వీరి రికార్డును బ్రేక్ చేశారు. రోహిత్-కోహ్లీ తాజా మ్యాచ్‌తో కలిపి 392 అంతర్జాతీయ మ్యాచ్‌లో కలిసి బరిలోకి దిగారు. టీమిండియా తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీలు వీరే.. 1. రోహిత్ శర్మ - విరాట్ కోహ్లీ - 392వి మ్యాచ్‌లు 2. సచిన్ టెండూల్కర్ - రాహుల్ ద్రవిడ్ - 391 మ్యాచ్‌లు 3. రాహుల్ ద్రవిడ్ - సౌరవ్ గంగూలీ - 369 మ్యాచ్‌లు 4. సచిన్ టెండూల్కర్ - అనిల్ కుంబ్లే - 367 మ్యాచ్‌లు 5. సచిన్ టెండూల్కర్ - సౌరవ్ గంగూలీ - 341 మ్యాచ్‌లు 6. విరాట్ కోహ్లీ - రవీంద్ర జడేజా - 310వి మ్యాచ్‌లు

# కోహ్లీ, రోహిత్ ల అద్భుత ప్రదర్శనతోనే విజయం

## మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసలు

సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల అద్భుత ప్రదర్శనతోనే తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించిందని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు విఫలమై ఉంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు. సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆదిలోనే ఓపెనర్ యశస్వి జైస్వాల్ వికెట్‌ను కోల్పోగా.. కోహ్లీ-రోహిత్ అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు. రెండో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. కోహ్లీ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ ఇద్దరి అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది.అనంతరం సౌతాఫ్రికా బ్యాటర్లు విజయం కోసం ఆఖరి వరకు పోరాడారు. కానీ కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా అద్భుత బౌలింగ్‌తో జట్టుకు విజయాన్నందించారు. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. కోహ్లీ, రోహిత్ లేకుంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ త్వరగా ఔటై ఉంటే తొలి వన్డేలో టీమిండియా ఓటమిపాలయ్యేది. కోహ్లీ, రోహిత్ రాణించకుంటే టీమిండియా భారీ స్కోర్ చేసేది కాదు. 300, 350 రన్స్ చేయకుండా సౌతాఫ్రికా ఈజీగా భారత్‌ను ఓడిస్తుంది. ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా రోహిత్, విరాట్ కోహ్లీదే.యువ ఆటగాళ్లు, కుర్రాళ్లను జట్టులోకి తీసుకురావడం గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. విరాట్ కోహ్లీ సెంచరీతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతను ఏడు సిక్సర్లు కొట్టగా.. రోహిత్ శర్మ మూడు సిక్సర్లు బాదాడు. వారు ఒక కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సిరీస్‌కు ముందు సిడ్నీలోనూ వారు ఇదే తరహాలో రాణించారు.సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ పరాజయం అనంతరం భారత జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ విజయం ఉపశమనం కలిగించింది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లు కోహ్లీ, రోహిత్ అవసరం జట్టుకు ఉంది.

# గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ సమావేశం





రాంచీ వన్డేలో సౌతాఫ్రికాపై సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించారు. జట్టు భారీ స్కోర్ సాధించడంలో ఈ ఇద్దరు స్టార్లు బలమైన పునాది వేశారు. సొంతగడ్డపై టెస్టు సిరీస్? కోల్పోయిన పరిస్థితుల్లో, రో-కో టచ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. అయితే సీనియర్లు ఫామ్?లోకి వచ్చిన నేపథ్య ంలో భారత్ హెడ్? కోచ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగా ర్కర్‌తో బీసీసీఐ సడెన్?గా మీటింగ్ ఏర్పాటు చేయను న్నట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో రెండో వన్డేకు ముందుగానే ఈ మీటింగ్ ఉండనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండో వన్డే జరగనుంది. ఈ మ్యాచ్? కంటే ముందే ఈ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ హాజరవుతారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. కానీ, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్?తేజ్ సింగ్, కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో ముఖ్యంగా రోహిత్- కోహ్లీ భవిష్యత్ గురించే చర్చించే అవకాశం ఉంది. అక్టోబర్?లో ఆస్ట్రేలియా సిరీస్, తాజాగా సౌతాఫ్రికాపై తొలి వన్డేలో రో-కో జోడీ రాణించింది. ఈ నేపథ్యంలో 2027 వన్డే వరల్డ్?కప్? టోర్నీకి రోడ్ మ్యాప్, రోహిత్, కోహ్లీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్ టోర్నీ ఉండనుంది. దాంతోపాటు టీమ్ఇండియా ఇటీవల సౌతాఫ్రికాతో 2-0తో టెస్టు సిరీస్? ఓడడంపై రివ్యూ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా, భవిష్యత్?లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై కీలక సమావేశం జరగనుంది.అయితే విరాట్- రోహిత్ టచ్?లోకి రావడం, భారీ స్కోర్లు సాధిస్తున్న క్రమంలో గంభీర్, అగార్కర్?తో బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఈ ఇద్దరు టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడానికి గంభీరే కారణం అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అభిమానుల్లోనూ ఈ సమావేశంపై ఆసక్తి ఏర్పడింది.



# రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు
# రూమర్స్‌ను నిజం చేసిన జంట

టాలీవుడ్ స్టార్ నటి సమంత  గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్-రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్-రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.










# స్పిరిట్‌లో నెటెటివ్ షేడ్ రోల్ కాజోల్ ఎంట్రీ అంటూ వార్తలు

అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి ట్రెండ్ సెట్టింగ్ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ ఒబెరాయ్ ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో కీలకమైన నెగటివ్ షేడ్స్ ఉన్న ఓ ముఖ్యమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ కాజోల్‌ను సంప్రదించినట్టు సమాచారం. మొదట ఈ పాత్రను బాలీవుడ్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ చేయాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల ఆమె 'స్పిరిట్' నుంచి తప్పుకున్నారని టాక్. దాంతో ప్రత్యామ్నాయంగా కాజోల్‌ను తీసుకోవాలని చిత్రబృందం భావించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. 1992లో 'బెఖుడి' ద్వారా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కాజోల్, దక్షిణాది భాషల్లో చాలా అరుదుగానే నటించింది. ధనుష్‌తో నటించిన 'వి ఐ పి 2' లో విలన్ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ఇప్పుడు 'స్పిరిట్' ద్వారా ఆమెకు టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. ఇక 'స్పిరిట్' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కీలక సన్నివేశాల్లో ప్రభాస్ పాల్గొన్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. తన కెరీర్‌లో మొదటిసారిగా ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నందున అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కొత్త లుక్, కొత్త బాడీ లాంగ్వేజ్‌తో ప్రభాస్ కనిపించబోతున్నారని సమాచారం. 'స్పిరిట్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి హాజరవడం పెద్ద చర్చకు దారి తీసింది. దీంతో ఆయన కూడా సినిమాలో ఒక కీలక అతిథి పాత్రలో కనిపించే అవకాశం ఉందని రూమర్స్ వస్తున్నాయి.

# దర్శకుడు శాంతారామ్ బయోపిక్ సంధ్య పాత్రలో ప్రముఖ నటి తమన్నా

నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్దాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం.